# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
27-7-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 125

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# భోగాపురానికి ప్రధాని మోదీ!



ఆగస్టు 1న అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం

టూర్ షెడ్యూల్ ఖరారు చేసిన పీఎంవో

5000 మంది పోలీసుల భద్రత

రెండు లక్షల మందితో భారీ బహిరంగ సభ

ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**క్రైమ్ మిర్రర్, విశాఖపట్నం:** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఆగస్టు 1న ప్రారంభోత్సవం జరుపుకోనుంది. ప్రధాని నరేంద్ర మోడీ ఈ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని జాతికి అంకితం చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేస్తోంది.

దాదాపు రెండు లక్షల మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నారు. ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాల నుంచి జన సమీకరణ చేస్తున్నారు. దాదాపు నాలుగు వేల బస్సులను వినియోగించనున్నారు. అందులో 2000 బస్సులు ఏపీఎస్ఆర్టీసీ సమకూర్చనుంది

2లో



# మంత్రివర్గంలోకి అనిరుధ్ రెడ్డి!

యువతకు అవకాశం ఇవ్వాలని డిమాండ్

కార్పొరేషన్ చైర్మన్ లను మార్చినట్టే మంత్రులను మార్చాలని కోరుతున్న జడ్చర్ల ఎమ్మెల్యే

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న ఊహాగానాలు ఎక్కువయ్యాయి. దీంతో ఆశావహులు ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు. అయితే రేసులోకి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై

3లో

## మహిళా రిజర్వేషన్ బిల్లులో..

# 21 ఏళ్లనూ చేర్చండి

చట్టసభలకు 21 ఏళ్లకు పోటీ చేసే అవకాశమివ్వండి

డీలిమిటేషన్ తోపాటు ఈ అంశాన్నీ చేర్చి చర్చించండి

ప్రధాని మోదీకి సీఎం రేవంత్రెడ్డి ప్రతిపాదన

21 ఏళ్లకే ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు అవుతున్నారు

పెద్ద పెద్ద కంపెనీలనూ నడిపిస్తున్నారు

ఇకపై దేశ భవిష్యత్తునూ వారే నిర్ణయిస్తారు:



దేశంలో అసెంబ్లీలు, లోక్‌సభకు పోటీచేసే కనీస వయసును 21 ఏళ్లకు తగ్గించాలని కోరుతున్న సీఎం రేవంత్ రెడ్డి.. దీనిపై ప్రధాని నరేంద్రమోదీకి అప్పీలు చేశారు. ప్రస్తుత మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులోనే 21 ఏళ్ల అంశాన్నీ చేర్చాలని ప్రతిపాదించారు. ప్రస్తుతం 21 ఏళ్ల యువత ఐఏఎస్, ఐపీఎస్‌లు అవుతున్నారని, పెద్ద పెద్ద కంపెనీలనూ నడుపుతున్నారని గుర్తు చేశారు. వారికి రాజకీయాల్లో ఎందుకు అవకాశం ఇవ్వకూడదని ప్రశ్నించారు. ఈ అంశంపై రాష్ట్ర శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామని తెలిపారు.

మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పెంపు, పునర్విభజన, పోటీ వయసును 21 ఏళ్లకు తగ్గించడం.. ఈ నాలుగు అంశాలనూ ఒకే బిల్లులో చేర్చి పార్లమెంటులో సమగ్ర చర్చ చేపట్టాలని ప్రధాని మోదీని కోరారు. లేదా జేపీసీ ఏర్పాటు చేసి అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలని, సంబంధిత వర్గాలతోనూ చర్చించాలని అన్నారు. ఈ మేరకు సీఎం రేవంతరెడ్డి ఆదివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో జాతీయ మీడియాతో మాట్లాడారు.

- మిగతా 2వ పేజీలో

# కాంగ్రెస్‌లో కుల చిచ్చు!



ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాల్లో ఇతరుల పెత్తనం పై ఎమ్మెల్యేల ఆవేదన

రోజురోజుకు రాజుకుంటున్న ఆధిపత్య పోరు

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీలో విభేదాలు కలకలం రేపుతున్నాయి. ఒకటి తరువాత ఒక్కొక్క వివాదం కాంగ్రెస్ పార్టీని ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. నేతల మధ్య విభేదాలతో హస్తం పార్టీ లో అలజడి రేగుతోంది. మొన్నటి వరకు నామినేటెడ్ పదవులు, సంస్థాగత పదవుల కోసం నేతల మధ్య వివాదం నడిచింది. ఇప్పుడు ఏకంగా ఎమ్మెల్యేలు పరస్పరం విమర్శలకు దిగుతున్నారు. పార్టీతో పాటు ప్రభుత్వంలో దళిత ప్రజాప్రతినిధులకు గౌరవం

2లో



# చంద్రబాబుతో కేసీఆర్ దోస్తీ!

పార్టీని బతికించుకునేందుకు చిరకాల ప్రత్యర్థి తో స్నేహం

బిజెపితో పొత్తు కోసం ఆరాటం

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** కెసిఆర్ చంద్రబాబు సాయాన్ని కోరుతున్నారా? చంద్రబాబు ద్వారా తన పార్టీని బతికించే ప్రయత్నం చేస్తున్నారా? అంటే అవుననే సమాధానం వస్తోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో దారుణంగా ఓడిపోయింది భారత రాష్ట్ర సమితి. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూడా పార్టీకి ఘోర ఓటమి తప్పలేదు. అటు తర్వాత వచ్చిన ఏ ఎన్నికల్లోను ఆ పార్టీ గెలవలేదు. అయితే ఇప్పటికిప్పుడు ఆ పార్టీ గెలిచే పరిస్థితి లేదు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ దూకుడును పట్టుకునే పరిస్థితి కనిపించడం లేదు. ఏదో ఒక పార్టీతో పొత్తు కుదుర్చుకోవడం తప్ప.. మరో ప్రత్యామ్నాయం కనిపించడం లేదు.

2లో



## కేంద్ర నూతన విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ప్రహ్లాద్ జోషి

విద్యార్థుల నిరసనల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

నూతన విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషికి అదనపు బాధ్యతలు

విద్యార్థి సంఘాలతో కేంద్ర మంత్రుల చర్చలు సఫలం కావడంతో ఆందోళనల విరమణ

తనపై నమ్మకం ఉంచిన ప్రధానికి కృతజ్ఞతలు తెలిపిన ప్రహ్లాద్ జోషి

# ఉక్రెయిన్‌లో నౌకపై దాడి

ఇద్దరు భారతీయ నావికులు గల్లంతు

## ఉత్తరాంధ్రకు వాయుగుండం ముప్పు..

తీర ప్రాంతాలకు హై అలర్ట్!

నేడు ఒడిశా-పశ్చిమ బెంగాల్ మధ్య తీరం దాటే అవకాశం

ఉత్తరాంధ్ర జిల్లాలకు భారీ వర్షాలు, బలమైన గాలుల హెచ్చరిక

సముద్రంలోకి వెళ్లవద్దని మత్స్యకారులకు ప్రభుత్వం సూచన

2లో



# బిజెపిలోకి భారీగా చేరికలు!

మరో నెల రోజుల్లో తెలంగాణలో సంచలనాలు

బిఆర్ఎస్, కాంగ్రెస్ నేతల కీలక చర్చలు

గ్రేటర్ పై కమలం కన్ను


**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** ఇప్పటివరకు ఒక లెక్క.. ఇకనుంచి ఒక లెక్క. నెల రోజుల్లో తెలంగాణ రాజకీయాల్లో కుదుపు ఖాయమా? భారీగా చేరికలు ఉండబోతున్నాయా? బలమైన నేతలు కాషాయ దళంలోకి రానున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి.. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ తో పాటు వరంగల్ నుంచి భారీగా నేతలు బిజెపిలోకి వస్తారని తెలంగాణ వ్యాప్తంగా టాక్ ప్రారంభం అయింది.

భారత రాష్ట్ర సమితి తో పాటు కాంగ్రెస్ నేతలు ఇప్పటికే సంప్రదింపులు జరుపుతున్నారని బిజెపి తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జ్ అభయ్ పాటిల్ ప్రకటించారు.

# టిడిపిలోకి నామా?

మాతృ పార్టీ వైపు మాజీ ఎంపీ నాగేశ్వరరావు చూపు

భారత రాష్ట్ర సమితిలో అంటి ముట్టనట్టుగా



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** నామా నాగేశ్వరరావు టిడిపిలో చేరుతారా? అలా జరుగుతున్న ప్రచారంలో నిజం ఎంత? భారత రాష్ట్ర సమితిలో ఆయన ఎందుకు యాక్టివ్ గా ఉండడం లేదు?

# మహిళా రిజర్వేషన్ బిల్లులో..21 ఏళ్లనూ చేర్చండి

స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో అప్పటి పరిస్థితులను బట్టి శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి 25 ఏళ్లు, శాసనమండలి, రాజ్యసభకు 30 ఏళ్లను కనీస వయసుగా నిర్ణయించారని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు పరిస్థితులు మారాయని.. అందరికీ విద్య అందుబాటులోకి వచ్చిందని, ప్రజల్లో అవగాహనా శక్తి పెరిగిందని చెప్పారు. మన యువత ప్రతి నిమిషం కొత్త విషయాలు నేర్చుకుంటూ ప్రపంచాన్ని గమనిస్తోందని, దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

**పార్లమెంటులో చట్టం చేయండి..**

ప్రసుతతం 21 ఏళ్ల వయసున్న యువత ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు అవుతున్నారని, పెద్ద పెద్ద కంపెనీలు స్థాపిస్తున్నారని సీఎం రేవంత్ అన్నారు. సీఈవోలుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని, ప్రపంచవ్యాప్తంగా తమ ప్రతిభ, జ్ఞానం, సామర్థ్యాన్ని నిరూపిస్తున్నారని తెలిపారు. అలాంటి యువతకు రాజకీయాల్లో నాయకత్వం వహించే అవకాశం ఎందుకు ఇవ్వకూడదని ప్రశ్నించారు. కాలానుగుణంగా చట్టాలను మార్చాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇప్పటివరకు రోడ్లపై పోరాటం చేసిన యువత.. ఇకపై పార్లమెంట్‌లోకి వచ్చి దేశ భవిష్యత్తును నిర్ణయించాలనుకుంటోందని చెప్పారు. ఈ అంశంపై లోతుగా ఆలోచించాలని, దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని చట్టం చేయాలని కోరారు. ఈ అంశంపై దేశవ్యాప్తంగా చర్చ జరగాల్సిన సమయం వచ్చిందన్నారు. తమ బాధ్యతగా లోక్‌సభ, శాసనసభలకు పోటీచేసే కనీస వయసును 21 ఏళ్లకు తగ్గించే అంశంపైన సమగ్రంగా చర్చించేందుకు ఆగస్టులో రాష్ట్ర శాసనసభ, మండలి సమావేశాలను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ప్రతిపక్షాల అభిప్రాయం కూడా తీసుకుంటామని అన్నారు. పోటీ కనీస వయసును శాసనసభ, లోక్‌సభలకు 21 ఏళ్లకు, శాసనమండలి, రాజ్యసభలకు 25 ఏళ్లకు తగ్గించాలని తీర్మానం చేస్తామని, దేశానికి ఒక సందేశం ఇస్తామని తెలిపారు. ఇక బీజేపీ ప్రభుత్వాన్ని ఎవరైనా విమర్శిస్తే.. దేశాన్నే విమర్శిస్తున్నారంటూ, అర్బన నక్సల్స్, విదేశీ శక్తుల హస్తం ఉందంటూ ఆరోపణలు చేయడం ఆ పార్టీకి అలవాటుగా మారిందని సీఎం రేవంత్ మండిపడ్డారు. మన కీ బాత పేరుతో రేడియోలో మాట్లాడటం కాదని, ప్రధాని మోదీయే ప్రజల మాట వినాల్సిన సమయం వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా 'జై జవాన్-జై కిసాన్' నినాదానికి 'జై యువత'ను కూడా జోడించాల్సిన సమయం వచ్చిందన్నారు.

# చంద్రబాబుతో కేసీఆర్ దోస్తీ!

అందుకే కెసిఆర్ చంద్రబాబు సాయాన్ని కోరినట్లు ప్రచారం సాగుతోంది. అందుకు కారణాలు కూడా ఉన్నాయి.

**గులాబీ పార్టీకి కష్టం..:** గులాబీ పార్టీలో పరిస్థితులు ఏమంత బాగాలేదు. రాష్ట్రాన్ని 9 ఏళ్ల పాటు ఆ పార్టీ పాలించింది. ఈ క్రమంలో ఆ పార్టీ నేతలపై అవినీతి ముద్ర పతాకస్థాయిలో పడింది. ముఖ్యంగా కేటీఆర్ పై అవినీతి మరక ఉంది. మరోవైపు కవిత ఢిల్లీ మద్యం కుంభకోణంలో నిందితురాలు కూడా. జైలుకు కూడా వెళ్లి వచ్చారు. ఆమె బెయిల్ పై బయటకు వచ్చాక పార్టీపై తిరుగుబాటు బావుట ఎగురవేశారు. కేటీఆర్ చుట్టూ కేసులు నడుస్తున్నాయి. హరీష్ రావు పై కూడా అనేక రకాల అనుమానాలు ఉన్నాయి. ఈ క్రమంలో భారతీయ జనతా పార్టీతో పొత్తు పెట్టుకునేందుకు కేసిఆర్ ప్రయత్నాలు చేస్తున్నారు. దీనికి గాను చంద్రబాబు సాయాన్ని కేసీఆర్ కోరినట్లు తెలుస్తోంది.

**కాంగ్రెస్ దూరం..:** ఇప్పుడున్న పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ వద్దకు కెసిఆర్ వెళ్లలేరు. ఒకవేళ కెసిఆర్ వెళ్లిన కాంగ్రెస్ పార్టీ దగ్గరకు తీసుకునే అవకాశం లేదు. తెలంగాణ ఇస్తే కాంగ్రెస్ పార్టీలో తన పార్టీని విలీనం చేస్తానని చెప్పి మాట తప్పారు కేసీఆర్. తెలంగాణ లో అధికారంలోకి వచ్చిన తర్వాత అదే కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసుకున్నారు. ఆ పార్టీని దెబ్బతీయాలని చూసారు. అలాగని బిజెపి కూడా కేసీఆర్ను నమ్మే పరిస్థితుల్లో లేదు. ఎందుకంటే ప్రధాని నరేంద్ర మోడీ మాదిరిగా తాను ప్రధాని అవుతానని.. తన పార్టీని భారత రాష్ట్ర సమితిగా మార్చి దేశవ్యాప్తంగా ప్రచారానికి దిగారు కేసీఆర్. మోడీ ప్రధాని అయితే.. బక్కోడు ప్రధాని కాకూడదా అంటూ కేసిఆర్ బిజెపి తీరుపై విరుచుకుపడ్డారు. అందుకే బిజెపి సైతం కేసీఆర్ను నమ్మే పరిస్థితి లేదు.

**చంద్రబాబును పొగుడుతున్న గులాబీ నేతలు..**

ఇప్పుడున్న పరిస్థితుల్లో బిజెపి తనను నమ్మాలి అంటే చంద్రబాబుతో స్నేహం చేయాలి. ఇప్పుడు కెసిఆర్ చేస్తోంది అదే. తన పార్టీని బతికించే విషయంలో చంద్రబాబు సాయాన్ని కేసీఆర్ అర్థించారట. అందుకే కేటీఆర్, హరీష్ రావు వంటి వారు చంద్రబాబును ఆకాశానికి ఎత్తేస్తున్నారట. చంద్రబాబు అవునంటేనే బీజేపీ కేసీఆర్ను తీసుకునే అవకాశం ఉంది. ఎలాగైనా తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావాలని కోరుకుంటుంది. ఒంటరిగా పార్టీకి సులువయే అవకాశం లేదు. అందుకే కేసిఆర్ పార్టీతో పొత్తు పెట్టుకుని తెలంగాణలో కమలం వికసించాలని చూస్తోంది. అయితే ఈ విషయంలో చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇస్తేనే కేంద్ర పెద్దలు కేసీఆర్ను కలుపు కెళ్ళే అవకాశం ఉంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# టిడిపిలోకి నామా?

మొన్నటి ఎన్నికల్లో ఓటమి తర్వాత ఎందుకు సైలెంట్ అయ్యారు. పొలిటికల్ సర్కిల్లో దీనిపైనే ప్రచారం నడుస్తోంది. ఖమ్మం జిల్లా నుంచి బలమైన నేతగా ఎదిగి.. ఇప్పుడు సైలెంట్ అయ్యారు నామా నాగేశ్వరరావు. ప్రస్తుతం ఆ జిల్లా నుంచి తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భట్టి విక్రమార్క వంటి వారు మంత్రి పదవులు చేపడుతున్నారు. కానీ నామా నాగేశ్వరరావు మాత్రం ప్రస్తుతం అంత పొలిటికల్ గా యాక్టివ్ గా లేరు.

**జాతీయ రాజకీయాల్లో ముద్ర..:** జాతీయస్థాయి రాజకీయాలలో తనకంటూ ఒక ముద్ర వేసుకున్నారు నామా నాగేశ్వరరావు. రెండుసార్లు లోక్సభ సభ్యుడుగా ఎన్నికయ్యారు. మొన్నటి ఎన్నికల్లో ఓడిపోయారు. టిడిపి ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు నామా నాగేశ్వరరావు. 2004లో టిడిపి తరపున ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. తిరిగి 2009లో మరోసారి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి భారీ మెజారిటీతో గెలిచారు. లోక్సభలో తెలుగుదేశం పార్లమెంటరీ నాయకుడిగా కూడా నియమితులయ్యారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా మూడోసారి బరిలో దిగారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అటు తర్వాత తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిగా ఖమ్మం పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసి గెలిచారు. 2024 ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి నుంచి పోటీ చేసి ఓటమి చదివి చూశారు.

**స్వతహాగా వ్యాపారవేత్త..:** స్వతహాగా ఆయన వ్యాపారవేత్త. హిందీ తెలుగు భాషల్లో అనర్గళంగా మాట్లాడారు. కాశ్మీర్ వేర్పాటువాదులతో చర్చించేందుకు అప్పట్లో పార్లమెంటు నుంచి వెళ్లిన అఖిలపక్ష బృందంలో ఆయన ఒకరు. అయితే తెలంగాణలో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఆయన తన మాతృ పార్టీ టిడిపి వైపు చూస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది. అయితే బిజెపి హై కమాండ్ సైతం ఆయనను ఆశ్రయించినట్లు తెలుస్తోంది. పార్టీలోకి వస్తే ఖమ్మం జిల్లా బాధ్యతలు అప్పగిస్తామని కూడా ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. అయితే ఆయన తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ఎక్కువగా మొగ్గు చూపుతున్నట్లు ప్రచారం సాగుతోంది. నామా నాగేశ్వరరావుకు సీఎం రేవంత్ రెడ్డి తో కూడా సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. అందుకే ఏ పార్టీలో చేరుతారనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. కచ్చితంగా ఆయన తెలుగుదేశం పార్టీలో చేరుతారని.. లేకుంటే బిజెపిలో చేరడం ఖాయమని ప్రచారం సాగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# బిజెపిలోకి భారీగా చేరికలు!

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాదులో బిజెపి గ్రాఫ్ వేగంగా పెరుగుతుండడంతో.. తమ భవిష్యత్తు కోసం ఇతర పార్టీల లీడర్లు కమలం గూటికి చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నారు అని తెలంగాణ బిజెపి ఎంపీ చెప్పడం విశేషం.

**సెమీఫైనల్స్ గా భావించి..**

తెలంగాణలో అధికార పార్టీ వైఫల్యాలను ఎండగడుగుతూనే.. రాబోయే రోజుల్లో ప్రత్యామ్నాయ శక్తిగా ఆవిర్భవించడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ అడుగులు వేస్తోంది. సార్వత్రిక ఎన్నికల్లో 8 ఎంపీ స్థానాలు సాధించి గ్రాఫ్ పెంచుకుంది. కానీ తర్వాత పరిణామాలే ఆ పార్టీని శాపంగా మార్చాలి. ముఖ్యంగా నాయకుల మధ్య సమన్వయ లోపం విభేదాలకు దారితీసింది. పార్టీలో కొత్తగా చేరిన నేతలు, పాత తరం నాయకుల మధ్య గ్యాప్ మరింతగా పెరిగింది. గ్రూపుల వరకు దారితీసింది. అయితే కొద్ది రోజులుగా బిజెపి పెద్దలు రగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేశారు. నేతల మధ్య చక్కటి సమన్వయం కనిపిస్తోంది. ఈ పరిస్థితుల్లో బిజెపిలో చేరేందుకు ఇతర పార్టీ నేతలు సైతం మొగ్గు చూపుతున్నారు.

**మేయర్ పీఠం లక్ష్యం..**

గ్రేటర్ ఎన్నికలను భారతీయ జనతా పార్టీ సెమీఫైనల్స్ గా భావిస్తోంది. బల్దియా ఎన్నికల్లో గెలిచి సత్తా చాటాలని చూస్తోంది. వాస్తవానికి గత కార్పొరేషన్ ఎన్నికల్లోనే గ్రేటర్ లో సత్తా చాటింది బిజెపి. అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంది. ఇప్పుడు మరోసారి పక్క వ్యూహంతో గ్రేటర్ ఎన్నికల్లో విజయం సాధించాలన్న ఆలోచనతో ఉంది. గ్రేటర్ పీఠాన్ని కైవసం చేసుకుని.. హైదరాబాద్ మేయర్ స్థానాన్ని దక్కించుకోవడం ఖాయం అన్న ధీమాతో ఉంది. భారత రాష్ట్ర సమితిని టార్గెట్ చేసుకుంది. ఆ పార్టీకి చెందిన బలమైన నాయకులను బిజెపిలోకి రప్పించేందుకు చర్చలు జరుపుతోంది. కార్పొరేటర్లుగా బలమైన అభ్యర్థులను రంగంలోకి దించడం ద్వారా బల్దియా పీఠంపై గురి పెట్టింది.

**వారందరికీ లైన్ క్లియర్..**

భారతీయ జనతా పార్టీలోకి వస్తే టిక్కెట్లు కోరుకుంటున్నారు కొంతమంది సిట్టింగ్ కార్పొరేటర్లు. కాంగ్రెస్ తో పాటు భారత రాష్ట్ర సమితికి చెందిన సిట్టింగ్ కార్పొరేటర్లు బిజెపిలో చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేసిన నాయకులు సైతం కార్పొరేట్ అభ్యర్థులతో నేరుగా బిజెపిలో చేరేందుకు మొగ్గు చూపుతున్నారు. అటువంటి వారి విషయంలో భారతీయ జనతా పార్టీ ఇంకా ఒక నిర్ణయానికి రాలేదు. పార్టీలో ఒక సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి బిజెపి చేరికల విషయంలో ఒక నిర్ణయానికి రానుంది కమలం పార్టీ. అటు బిజెపి పెద్దలు గ్రీన్ సిగ్నల్ ఇవ్వగానే ఈ ప్రక్రియ మొదలు కానుంది. భారీగా బిజెపి లోకి నేతల చేరిక ఉంటుందన్న ప్రచారం నడుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# భోగాపురానికి ప్రధాని మోదీ!



. మరో 2100 బస్సులు రవాణా శాఖ సమకూర్చుతుంది. ఐదు అంచెల భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయనున్నారు. 5000 మంది పోలీసులు భద్రత చేపట్టనున్నారు. గిరిజన కళాకారులతో దింసా నృత్యం ఏర్పాటు చేయనున్నారు. 13000 మంది కళాకారులు పాల్గొనున్నారు. ప్రస్తుతం మంత్రుల బృందం ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది. మంత్రి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.

**ప్రధాని షెడ్యూల్ ఖరారు..**

ప్రధాని నరేంద్ర మోడీ దాదాపు రెండు గంటలపాటు అంతర్జాతీయ విమానాశ్రయంలోనే గడపనున్నారు. ఆదివారం ప్రధాని పర్యటనకు సంబంధించి అధికారికంగా షెడ్యూల్ విడుదల అయింది. ఆగస్టు 1 ఉదయం 10:45 గంటలకు ప్రత్యేక విమానంలో ప్రధాని ఢిల్లీ నుంచి భోగాపురం విమానాశ్రయానికి చేరుకుంటారు. ప్రారంభోత్సవం తర్వాత రెండు గంటలకు పైగా విమానాశ్రయంలోనే ఉండనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీకి విమానాశ్రయంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు స్వాగతం పలుకుతారు. తొలుత కారులో టెర్మినల్ భవనానికి మోదీ చేరుకుంటారు. అక్కడ కూచిపూడి నృత్యంతో ప్రధానికి రెండు వందల మంది విద్యార్థులు స్వాగతం పలుకుతారు. విమానాశ్రయ నిర్మాణాన్ని పరిశీలించిన అనంతరం టెర్మినల్ భవనం నుంచి ఓపెన్ టాప్ జీపులో బహిరంగ సభ వేదికకు చేరుకుంటారు. 11:30 గంటలకు సభా ప్రాంగణానికి చేరుకున్న తర్వాత.. 12 :55 గంటల వరకు ఆయన సభా ప్రాంగణంలోనే ఉంటారు. మధ్యాహ్నం 13 10 గంటలకు ఆయన తిరిగి ఢిల్లీ ప్రయాణం అవుతారు. మరోవైపు ప్రధాని పర్యటన నేపథ్యంలో రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ప్రత్యేకంగా భద్రతా చర్యలను పర్యవేక్షిస్తున్నారు. దాదాపు రాష్ట్ర యంత్రాంగమంతా విశాఖలో ఉండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తుండడం విశేషం.

# కాంగ్రెస్‌లో కుల చిచ్చు!

లేకుండా పోతుందన్న ఆవేదన కాంగ్రెస్ పార్టీలో కలవరం రేపుతోంది.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు దాటుతున్న తరుణంలో విపక్షాలు టార్గెట్ చేస్తున్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా జరుగుతున్న పరిణామాలు మరింత ఆందోళన రేకెత్తిస్తున్నాయి.

**నల్గొండ జిల్లా వివాదం..:** తాజాగా నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న వివాదం ప్రకంపనలు సృష్టించింది. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ వర్సెస్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మధ్య తలెత్తిన వివాదం కాంగ్రెస్ పార్టీలో ఒక రకమైన షేక్ కు కారణమైంది. మరోవైపు మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. మూడు రోజుల కిందట మందుల సామెల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గంలో పై మీ పెత్తనం ఏంటని కోమటిరెడ్డి బ్రదర్స్ పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. అయితే తాను టికెట్ ఇప్పిస్తే ఎమ్మెల్యే అయ్యావు అంటూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఈ క్రమంలో దళిత కార్డు బయటకు వచ్చింది. ఏకంగా ఆ సామాజిక వర్గానికి చెందిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క దళిత ఎమ్మెల్యేలు, ఎంపీలతో ప్రత్యేకంగా సమావేశం కావడం సంచలనంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా 11 ఎస్సీ నియోజకవర్గాల్లో దళిత ఎమ్మెల్యేలపై అగ్రవర్ణాలకు చెందిన ఎమ్మెల్యేల పెత్తనం కొనసాగుతోంది అంటూ ఆవేదనలు వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఇకపై ఊరుకోబోమని హెచ్చరించినట్లు సమాచారం. దీంతో తెలంగాణలో అధికార కాంగ్రెస్ లో కుల కలకలం బయటపడింది.

**మంత్రివర్గ విస్తరణ పై..**

సరిగ్గా మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న ప్రచారం జరుగుతున్న సమయంలోనే దళిత కార్డు బయటపడటం విశేషం. దళిత ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని టార్గెట్ చేసుకోవడం కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. దీని వెనుక పెద్దల హస్తం ఉన్నట్లు కూడా టాక్ నడుస్తోంది. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకుండా బ్రేక్ వేసేందుకు ఇలా చేసి ఉంటారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చాలామంది ఆశావహులు ఉన్నారు.. మంత్రివర్గ విస్తరణ పై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఉన్న కార్పొరేషన్ చైర్మన్ లను తప్పించి కొత్తవారికి అవకాశం ఇచ్చినట్టే.. మంత్రులుగా రెండేళ్లు పూర్తి చేసుకున్న వారిని తప్పించి తనలాంటి యువకులకు అవకాశం కల్పించాలని కోరారు.

**క్షేత్రస్థాయిలో భిన్నంగా..**

రెండోసారి అధికారంలోకి వస్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితి చూస్తే బాగాలేదు. నేతలు క్రమశిక్షణ దాటి కామెంట్స్ చేస్తున్నారు. కింద స్థాయి నాయకులే కాదు ఇప్పుడు ఎమ్మెల్యేలు సైతం వీధి పోరాటాలకు దిగుతుండడం కాంగ్రెస్ పార్టీలో సంచలనంగా మారింది. ఒకవైపు బలం పుంజుకునేందుకు భారత రాష్ట్ర సమితి ప్రయత్నిస్తోంది. ఎలాగైనా అధికారంలోకి రావాలని భారతీయ జనతా పార్టీ ఆలోచన చేస్తోంది. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ జాగ్రత్తగా ఉండాల్సింది పోయి... విభేదాలతో వీధిన పడుతుండడం విశేషం.

# మంత్రివర్గంలోకి అనిరుధ్ రెడ్డి!

రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న తరుణంలో తప్పకుండా క్యాబినెట్ విస్తరణ ఉంటుందన్న అభిప్రాయం వినిపిస్తోంది. అయితే అనిరుద్ రెడ్డి తనలాంటి యువ ఎమ్మెల్యేలకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. రాష్ట్రంలో కార్పొరేషన్ చైర్మన్ పదవులను మార్చి కొత్తవారికి ఇస్తున్నట్టే.. ఎమ్మెల్యేలకు కూడా అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ప్రభుత్వంలో యువ రక్తానికి చోటు కల్పించాలని బలంగా కోరుతూ కొత్త నినాదాన్ని పంపిస్తున్నాయి. జెన్ జీ ఉద్యమం సక్సెస్ అయిన తరుణంలో... తెలంగాణలో కూడా యువ మంత్రం పఠించి మంత్రి పదవి కొట్టేయాలని చూస్తున్నారు.

**ప్రభుత్వ నిధుల కేటాయింపు పై..**

రెండు రోజుల కిందట జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రభుత్వ నిధుల కేటాయింపు పై అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే అనిరుధ్ రెడ్డి వివాదాస్పద నేతగా ముద్రపడ్డారు. గతంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై కూడా విరుచుకుపడిన సందర్భాలు ఉన్నాయి. ఆయనను ఒక ప్యాకేజీ స్టార్ గా వివరించారు. చంద్రబాబు ప్యాకేజీ ఇవ్వడంతోనే పొత్తు పెట్టుకున్నారు అంటూ ఎద్దేవా చేశారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ వివాదంలో మాట్లాడిన సమయంలో జడ్చర్ల ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. జనసేనకు కూడా టార్గెట్ అయ్యారు. పంచాయితీ ఎన్నికల్లో స్వగ్రామంలో పార్టీ అభ్యర్థి ఓడిపోవడంతో అనిరుద్ రెడ్డి సోషల్ మీడియాలో ట్రోల్స్ కు గురయ్యారు.. ఆయనపై నియోజకవర్గ కాంగ్రెస్ లో కూడా అసంతృప్తి ఉంది. దాదాపు అన్ని మండలాల్లో కాంగ్రెస్ క్యాడర్ ఆయన నాయకత్వాన్ని వ్యతిరేకిస్తోంది.

**పార్టీ లైన్ దాటి..**

అయితే అకస్మాత్తుగా ఇప్పుడు మంత్రి పదవులపై అనిరుధ్ మాట్లాడడం మాత్రం కాంగ్రెస్ పార్టీలో కొత్త చర్చకు దారితీస్తోంది. తరచూ పార్టీ లైన్ దాటి మాట్లాడుతున్నారన్న ఆరోపణ ఆయనపై ఉంది. ఒకటి రెండుసార్లు పార్టీ హైకమాండ్ సైతం ఆయనను హెచ్చరించినట్లు ప్రచారంలో ఉంది. అయితే ఇప్పుడు ఏకంగా జనతా కాక్రోచ్ విజయంతో.. యువతరానికి తెలంగాణ మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని అనిరుధ్ కోరుతున్నారు. ఇప్పటికే రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కోసం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గట్టి ప్రయత్నాల్లోనే ఉన్నారు. ఇప్పుడు అదే సామాజిక వర్గానికి చెందిన అనిరుధ్ రెడ్డి యువతకు అవకాశం కల్పించాలన్న డిమాండ్తో ముందుకు వస్తుండడం విశేషం. చూడాలి మరి ఏం జరుగుతుందో..

క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 27-7-2026





# కందుకూరు మండలంలో సీలింగ్ భూముల క్రయ, విక్రయాలు?!


## మొద్దు నిద్రలో రెవెన్యూ యంత్రాంగం

**కందుకూరు మండల పరిధిలో సీలింగ్ భూముల క్రయ, విక్రయాలు జరుగుతున్నా, రెవిన్యూ యంత్రాంగం మొద్దు నిద్రను వీడడం లేదన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. కొంతమంది లబ్ధిదారులైన రైతులు ఇప్పటికే తమ పేరిట ఉన్న సీలింగ్ పట్టా భూములను రియాల్టర్లకు విక్రయించినట్లు తెలుస్తోంది. ఈ విషయం రెవెన్యూ అధికారుల దృష్టికి వచ్చినప్పటికీ, రాజకీయ ఒత్తిడిల కారణంగా వారు తమకేమీ పట్టనట్లుగా పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.**

- రెవెన్యూ అధికారుల దృష్టికి వచ్చిన చర్యలు శూన్యం
- పులిమామిడి రెవెన్యూ పరిధిలోని పెద్దమ్మ తండాలో
- 28 ఎకరాల సీలింగ్ భూములను రైతుల నుంచి కొనుగోలు చేసిన రియాల్టర్లు
- • సీలింగ్ భూముల క్రయ, విక్రయాలు చట్ట విరుద్ధం...
- రైతులకు సాగు చేసుకునే హక్కు మాత్రమే ఉండగా వాటిని విక్రయించారని రెవిన్యూ అధికారులకు ఫిర్యాదులు
- సీలింగ్ భూములు అమ్మిన, కొనుగోలు చేసినా చట్ట విరుద్ధమే
- సర్వే నెంబర్ 74, 75లలోని 28 ఎకరాల సీలింగ్ భూములలో రియల్ వెంచర్ల ఏర్పాట్లకు సన్నాహాలు
- అడ్డుకునే ప్రయత్నం చేసిన పంచాయతీ అధికారిని చంపేస్తామంటూ బెదిరింపులకు పాల్పడిన రియాల్టర్
- సీలింగ్ భూములను విక్రయిస్తే రైతుల పట్టాలను రద్దు చేస్తామంటున్న తహసిల్దార్
- సీలింగ్ భూములు కొనుగోలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలను తీసుకునేది ఎప్పుడు?!
- రియల్ ఎస్టేట్ వెంచర్ ఏర్పాటు చేసి ప్లాట్లు విక్రయించిన తరువాత అంటూ విమర్శలు

**( క్రైమ్ మిర్రర్ నిఘా ప్రతినిధి )**

కందుకూరు మండల పరిధిలోని పులిమామిడి రెవెన్యూ పెద్దమ్మ తండాలోని సర్వేనెంబర్ 74, 75 లలోని 28 ఎకరాల సీలింగ్ భూములను రియాల్టర్లు కొనుగోలు చేసి ప్లాటింగ్ చేయడానికి చదువు చేస్తున్నట్లు తెలిసి పంచాయతీ అధికారులు వెళ్లి అడ్డుకునే ప్రయత్నం చేయగా, వారిని జెసిబి లు ఎక్కించి తొక్కిస్తామని బెదిరించినట్లుగా సమాచారం. ఈ విషయాన్ని పంచాయితీ అధికారులు అటు రెవిన్యూ, ఇటు పోలీస్ అధికారులతో పాటు పంచాయితీ ఉన్నతాధికారులకు తెలియజేసిన ప్రయోజనం లేకుండా పోయింది. గతంలో సీలింగ్ పట్టాలను పొందిన లబ్ధిదారులైన రైతుల నుంచి తక్కువ మొత్తానికి రియాల్టర్లు తమకున్న రాజకీయ పలుకుబడిని ఉపయోగించి భూములను కొనుగోలు చేసినట్లుగా తెలుస్తోంది. రైతులు కూడా తమకు వచ్చిందే మహాభాగ్యం అన్నట్లుగా రియాల్టర్లు ఇస్తానన్న డబ్బులకు ఆశపడి తమకు కేవలం సాగు చేసుకునే హక్కు మాత్రమే ఉన్న భూములను చట్టవిరుద్ధంగా రియాల్టర్లకు విక్రయించడం విస్మయాన్ని కలిగిస్తుంది. సీలింగ్ భూములను రెవెన్యూ చట్టం ప్రకారం అమ్మడం, కొనుగోలు చేయడం చట్ట విరుద్ధం అని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. అయినా అమాయక రైతులను మభ్యపెట్టి రియాల్టర్లు సీలింగ్ భూములను మార్కెట్ ధర కంటే తక్కువ మొత్తానికి కొనుగోలు




చేసి, తమకున్న రాజకీయ పలుకుబడిని ఉపయోగించి ఆ భూములను సీలింగ్ ను నుంచి ఎత్తి వేయించి పట్టా భూములుగా రికార్డులను తిరగరాసే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కందుకూరు మండల పరిధిలోని పెద్దమ్మ తండాలో సీలింగ్ భూములను రైతులు విక్రయించడానికి ప్రయత్నించినట్లుగా తమ దృష్టికి వచ్చిందని, ఒకవేళ సీలింగ్ భూములను విక్రయిస్తే రైతుల పట్టాలను రద్దు చేస్తామని తహసీల్దార్ ప్రకటనలు చేయడం వరకే పరిమితమయ్యారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో ఇప్పటికే భూ విక్రయాలు జరగడంతో పాటు, రైతుల నుంచి భూములు కూడా రియాల్టర్ల పేరిట రెవెన్యూ రికార్డులలో మార్పులు, చేర్పులు జరిగాయని, అయినా ఇంకా తహసిల్దార్ పట్టాలు రద్దు చేస్తామని పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందని పలువురు విమర్శిస్తున్నారు. నిజంగా రెవిన్యూ అధికారులకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే సీలింగ్ భూములను కొనుగోలు చేసిన రియాల్టర్లపై చర్యలు తీసుకోవడంతో పాటు, విక్రయించిన రైతులను సైతం మందలించి వారికి సాగు చేసుకునే వెసులుబాటు కల్పించాలని సూచిస్తున్నారు. పూర్తి ఆధారాలతో సమగ్ర వరుస కథనాలు..

**నిఘా వ్యవస్థ నిద్రిస్తే క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది..**






# నల్ల పోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూమ్ శ్రావణ్ కుమార్**

**కూకట్ పల్లి, జూలై 26 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలందరికీ నల్ల పోచమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూమ్ శ్రావణ్ కుమార్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ దీన్ దయాల్ నగర్ లోని శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు ఆదివారం మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు తుకారాం, సుధాకర్ రెడ్డి, అరుణ్, జైరాజ్, కృష్ణ , అశోక్ బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి నగర్ లో ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలి

**ఈఈ రాజేశ్వరి కి వినతి పత్రాన్ని అందించిన స్టేట్ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్**



**కూకట్‌పల్లి, జూలై 26 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కైతాపూర్ డివిజన్ పరిధిలో ఉన్న ప్రగతి నగర్ కాలనీలో తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేం దుకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయాలని స్టేట్ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్ సంబంధిత అధికారులను కోరారు. ఈ మేరకు ఆయన సీఎంసీ కూకట్‌పల్లి సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) రాజేశ్వరిని కలిసి ప్రగతి నగర్ కాలనీలో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో వాహనాలు అధిక వేగంతో ప్రయాణిస్తున్నాయని, దీనివల్ల తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వివరించారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, మహిళలు రహదారులు దాటే సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని అత్యవసరంగా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని వినతిపత్రాన్ని సమర్పించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేశ్వరి సమస్యపై సానుకూలంగా స్పందించారు. సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించి, అవసరమైన సాంకేతిక ప్రక్రియలను పూర్తి చేసి త్వరలోనే ప్రగతి నగర్ కాలనీలో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్ మాట్లాడుతూ, ప్రజల భద్రతకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లడం తమ బాధ్యత అని అన్నారు. ప్రగతి నగర్‌లో రహదారులపై అధిక వేగంతో వాహనాలు సంచరించడం వల్ల ప్రమాదాల సంఖ్య పెరుగుతోందని, స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక కాలనీ వాసులు కూడా ఈ సమస్యను పరిష్కరించేందుకు ముందుకొచ్చిన జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, అధికారులు ఇచ్చిన హామీని త్వరగా అమలు చేసి ప్రగతి నగర్‌లో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ అధికారులు స్పందించడం హర్షణీయమని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఆల్విన్ కాలనీ బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా సురేష్ నియామకం



**కూకట్ పల్లి, జూలై 26 (క్రైమ్ మిర్రర్) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా ఆశంగారి సురేష్‌ను నియమిస్తూ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు చిన్న గాలోల్ల రాజు నియామక లేఖను విడుదల చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్‌లోని దళితులు, బడుగు, బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ఎస్సీలకు ఎలాంటి సమస్య వచ్చినా ముందుండి పోరాడుతానని పేర్కొన్నారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామని తెలిపారు.

# విద్యార్థుల భవిష్యత్తు కేంద్ర బిజెపి ప్రభుత్వం లక్ష్యం

**రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి అధికార ప్రతినిధి ఏ గోపాల్ రావు**

**కూకట్ పల్లి, జూలై 26 (క్రైమ్ మిర్రర్) :** విద్యార్థుల మంచి భవిష్యత్తు కేంద్ర బిజెపి ప్రభుత్వం లక్ష్యమని రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి అధికార ప్రతినిధి ఏ గోపాల్ రావు పేర్కొన్నారు. ఏ గోపాల్ రావు నివాసంలో జరిగిన పత్రికా సమావేశంలో గోపాల్ రావు మాట్లాడుతూ విద్యార్థుల మంచి భవిష్యత్తు కోసం కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో ఎందరో విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నత పదవులు పొందారని గోపాలరావు పేర్కొన్నారు ఎవరు ఎన్ని కుట్రలు చేసినా నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వాన్ని ఏమి చేయలేరని, కేంద్రంలో మళ్లీ వచ్చేది బిజెపి ప్రభుత్వం అని అలాగే తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికలలో బిజెపి పార్టీ అఖండ మెజార్టీతో విజయం సాధించి బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు ఈ పత్రిక సమావేశంలో వివేకానంద నగర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి కే వేణు, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి రేణుక తదితరులు పాల్గొన్నారు.



# నానో కాలేజీకి నోటీసులిచ్చి చేతులు దులుపుకున్న ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు


**నానో కాలేజీ గుర్తింపు రద్దు చేయడానికి ఎందుకీ తాత్సారం?**

**నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న నానో కాలేజీ యాజమాన్యం**

**అనుమతులు లేని నానో కాలేజీ యాజమాన్యం... రేపు విద్యార్థులతో ఎక్కడ పరీక్షలు రాయిస్తారు?**

**లక్షల్లో ఫీజులు వసూళ్లు చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోన్న నానో కాలేజీ పై చర్యలకు జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి లు ఎందుకు వెనకాడుతున్నారు?!**

**కాలేజీ యాజమాన్యంతో లోపాయ కారి ఒప్పందం లేకపోతే నోటీసులు ఇచ్చి నెలలు గడుస్తున్నా చర్యలేవీ??!**






**(క్రైమ్ మిర్రర్ నిఘా ప్రతినిధి ):** ఇంటర్మీడియట్ బోర్డ్ నుంచి ఎటువంటి గుర్తింపు లేకుండానే విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ, బడంగ్పేట్ మున్సిపల్ సర్కిల్ పరిధిలోని నాదర్గుల్ కేంద్రంగా ది నానో జూనియర్ కాలేజ్ ను కొంతమంది వ్యక్తులు నిర్వహిస్తున్నారు. ఫీజుల రూపంలో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి కాలేజీ నిర్వాహకులు లక్షల రూపాయలు దండుకుంటున్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ' ది నానో ' జూనియర్ కాలేజీ యాజమాన్యం చెలగాటమాడుతోందని తెలిసి కూడా,ఇంటర్మీడియట్ బోర్డ్

**బడంగ్పేట్ మున్సిపల్ సర్కిల్ పరిధిలో నాదర్గుల్ లో ఇంటర్మీడియట్ బోర్డు నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న నానో కాలేజీ యాజమాన్యానికి ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా అధికారి కేవలం నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు ఇప్పటికే నానో కాలేజీ అక్రమాలపై ఇంటర్మీడియట్ బోర్డు అధికారులకు లెక్కకు మించినన్ని సార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, బోర్డు అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో జోగుతూ నానో కాలేజీకి కేవలం తాకీదులు పంపి తమ పని అయిపోయిందన్నట్టుగా వ్యవహరిస్తున్నారని విద్యార్థి సంఘాల నేతలు మండిపడుతున్నారు.**



యంత్రాంగం మొద్దు నిద్ర వీడకపోవడం విడ్డూరంగా ఉంది. గుర్తింపు లేని ఇంటర్మీడియట్ కాలేజీ పై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యా చట్టం చెబుతున్నప్పటికీ, అమలు చేయడానికి రంగారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారి, బోర్డు యంత్రాంగం వెనుకంజ వేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. తెలంగాణ విద్యా చట్టం 1982 ప్రకారం గుర్తింపు లేకుండా ఇంటర్మీడియట్ కాలేజీలను నిర్వహించే యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించవచ్చు. అలాగే కాలేజీలను మూసి వేసే అధికారం జిల్లా ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారికి ఉన్నప్పటికీ, అలసత్వం వహించడం వెనుక ఆంతర్యం ఏమిటన్నది ఇట్టే ఎవరికైనా అర్థమవుతోంది. కాలేజీ యాజమాన్యంతో ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు లాలూచీపడి వందలాదిమంది విద్యార్థుల భవిష్యత్తును తాకట్టు పెట్టడం పట్ల విద్యార్థి సంఘాల నేతలు మండిపడుతున్నారు. ది నానో కాలేజీ నిర్వహిస్తున్న బిల్డింగ్ కు ఎటువంటి మునిసిపల్ అనుమతులు లేకపోయినప్పటికీ, ఇప్పటివరకు బడంగ్పేట్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య కనీసం నోటీసులను కూడా జారీ చేయకపోవడం హాస్యాస్పదంగా ఉంది. మున్సిపల్ అనుమతులు లేకుండా నిర్మించిన అక్రమ భవనాన్ని కూల్చివేసే అధికారం జిహెచ్ఎంసి అధికారులకు ఉన్నప్పటికీ, తమ అధికారాన్ని ఎందుకు ఉపయోగించడం లేదన్న ప్రశ్న తలెత్తుతోంది. ఇక అగ్నిమాపక శాఖ నుంచి ఎటువంటి నిరభ్యంతర పత్రం( ఎన్ ఓ సి )ని పొందకుండానే నిర్వహించే విద్య, వ్యాపార సంస్థల యాజమాన్యాలపై నాన్ బెయిలబుల్ కేసులను నమోదు చేసే అధికారం ఉంది. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులను తప్పుడు ప్రకటనలతో బురిడీ కొట్టించి, ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా గుర్తింపు లేకుండానే కాలేజీ నిర్వహిస్తున్న యాజమాన్యంపై పోలీసులు సైతం కేసు నమోదు చేసే అవకాశాలు ఉన్నాయి. ది నానో కాలేజీ యాజమాన్యం నిబంధనలన్నింటినీ ఉల్లంఘించి కాలేజీ నిర్వహిస్తున్నప్పటికీ, ఏ ఒక్క శాఖ కూడా స్పందించకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. 400 మంది విద్యార్థుల జీవితాలను ప్రశ్నార్థకంగా మార్చిన ది నానో కాలేజీ యాజమాన్యంపై తక్షణమే ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా అధికారి స్పందించి సీజ్ చేయాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే మున్సిపల్ నిబంధనలను ఉల్లంఘించి అక్రమ భవనాన్ని నిర్మించిన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ను కోరుతున్నారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు ఉల్లంఘించి విద్యార్థుల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతున్న ది నానో కాలేజీ యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు.



## సంక్షేమ పథకాలతో భవన నిర్మాణ కార్మికులకు భరోసా

### జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

**కూకట్ పల్లి, జూలై 26 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం లోని మూసాపేట్ హనుమాన్ చౌక్ వద్ద జనసేన పార్టీ నాయకులు సుదర్శన్, రాము ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పథకంలో భాగంగా భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు వారిచే నిర్వహించిన (లేబర్ కార్డ్, ఇ్రషమ్ భీమా కార్డ్ ) నమోదు కార్యక్రమాన్నికి జనసేన పార్టీ జాయినింగ్ కమిటీ సభ్యులు, కూకట్ పల్లి నియోజకవర్గం కంటెస్ట్ ఎం.ఎల్.ఏ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఉంటారని, ఈ కేంద్ర ప్రభుత్వ భీమా పథకం వలన మీ కుటుంబానికి రక్షణ లభిస్తుందని అన్నారు. గత రెండు వారాలు గా ఏ.వి.బి పురం లో ఈ భీమా పథక కార్యక్రమం జరుగుతుందని, నియోజక వర్గంలో అన్ని డివిజన్ లో నిర్వహిస్తామనారు, ఈ అవకాశాన్ని ప్రతి కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఎన్.నాగేందర్, కొల్లా శంకర్,వేముల మహేష్, బోగాది వెంకటేశ్వర రావు, పండుగ సూర్య, బడే విశ్వేశ్వర్ రావు, చిట్టిబాబు, మూసాపేట్ జనసేన నాయకులు పి. దుర్గారావు,ఎస్. కుమార్, బాలకృష్ణ, పూర్ణచందర్ రెడ్డి, భీమ్ రావు, తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.


## రాజేంద్రనగర్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతి



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ) ఆదేశాల మేరకు పోలీసు సిబ్బంది జూలై 22న హైదర్‌గూడ ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో డయల్-100 ద్వారా వచ్చిన సమాచారంతో జనా చైతన్య ఫేజ్-1 ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడ సుమారు 50 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి రోడ్డుపక్కన అపస్మారక స్థితిలో పడి ఉండగా గుర్తించారు. అతను ముదురు గోధుమ/ఖాకీ రంగు నిక్కర్ ధరించి ఉండగా, కూలీగా పనిచేసే వ్యక్తిగా పోలీసులు అనుమానిస్తున్నారు. అతని వద్ద ఎలాంటి గుర్తింపు పత్రాలు లభించలేదు. స్థానికులను విచారించినప్పటికీ అతని వివరాలు తెలియరాలేదు. వెంటనే 108 అంబులెన్స్ సాయంతో బాధితుడిని చికిత్స నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి తరలించారు. అనంతరం ఆస్పత్రి వైద్యులు చికిత్స అందిస్తుండగా అతను మృతి చెందినట్లు పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి గుర్తింపును తెలుసుకునేందుకు పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం మార్చురీలో భద్రపరిచి, గుర్తింపు కోసం చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ ఘటనపై రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## ఘనంగా ప్రధాని నరేంద్ర మోదీ మన్ కీ బాత వీక్షణ

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** అత్తాపూర్ డివిజన్ పరిధిలోని హైదర్‌గూడ బూత్ నంబర్-218లో డివిజన్ సెక్రటరీ శివరాజ్ గౌడ్ నివాసంలో ఆదివారం ఉదయం ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలిసి వీక్షించారు. అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు సులిగే వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు అంజన్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశభక్తిని చాటిచెప్పే తిరంగా యాత్రను ఆగస్టు 8 నుంచి ఘనంగా నిర్వహించాలని, ప్రతి బీజేపీ కార్యకర్త ప్రజల్లో జాతీయ భావనను మరింత బలోపేతం చేసేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కొమురయ్య, జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్, రాజశేఖర్, జయానంద్ రెడ్డి, నల్లింగ్ రమేష్, శివరాజ్ గౌడ్, కమలేకర్, రాజు, నాగేష్ యాదవ్, మేడం రాము, రవీందర్ రెడ్డితో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగంలోని ముఖ్యాంశాలను కార్యకర్తలు ఆసక్తిగా వీక్షిస్తూ, దేశాభివృద్ధి, స్వావలంబన, పర్యావరణ పరిరక్షణ, యువత భాగస్వామ్యం వంటి అంశాలపై ప్రధాని చేసిన పిలుపును ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని నాయకులు పేర్కొన్నారు.





## రాళ్లగూడలో ఘనంగా శ్రీ అక్క మహంకాళి

### శ్రీ బీరప్ప బోనాల మహోత్సవం.. పాల్గొన్న ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** శంషాబాద్ మండలంలోని రాళ్లగూడ బీరప్ప గుడి ప్రాంగణంలో ఆదివారం శ్రీ అక్క మహంకాళి -- శ్రీ బీరప్ప బోనాల మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా నిర్వహించారు. ఈ పవిత్ర ఉత్సవాల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ పాల్గొని అమ్మవారికి, బీరప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. శంషాబాద్ రాళ్లగూడ కురుమ సంఘం పెద్దలు, సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మహోత్సవంలో బోనాల ఊరేగింపు, సంప్రదాయ పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలంతా ఐకమత్యంతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. మహోత్సవంలో విశేష సంఖ్యలో భక్తులు, స్థానిక ప్రజలు, గౌరవ అతిథులు పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. డప్పు వాయిద్యాలు, పోతురాజుల విన్యాసాలు, సంప్రదాయ కళారూపాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, మహిళలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని బోనాల మహోత్సవాన్ని విజయవంతం చేశారు.



## ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** నిరుపేద ప్రజల కోసమే ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నమని యెన్నమ్స్ చైర్మన్ డాక్టర్ హరికాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పాత బ్యాంక్ దగ్గర యెన్నమ్స్ హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని యెన్నమ్స్ చైర్మన్ డాక్టర్ హరికాంత్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు...మారుతున్న జీవనశైలి వల్ల వస్తున్న అనారోగ్య సమస్యల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వల్ల నిరుపేదలకు ఆర్థిక భారం తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ శిబిరంలో దాదాపు 550 మందికి షుగర్, బీపీ, ఈసీజీ, 2డీ ఎకో మరియు థైరాయిడ్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను శాలువా, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు యెన్నం భూపతి రెడ్డి, హాస్పిటల్ డైరెక్టర్ యెన్నం అంజన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, ఎముకల డాక్టర్ వెంకటేష్, జనరల్ సర్జన్ డాక్టర్ శ్రీనివాసులు,జనరల్ మెడిసిన్ దినేష్ కుమార్, స్త్రీల ప్రతేక వైద్యురాలు శ్రీవాస్తవి, డీఎంఓ అభిషేక్, జనరల్ మేనేజర్ కె రవి కుమార్, ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్,వార్డు మెంబర్స్, నాయకులు పాలాది మల్లీశ్వరి రంగనాథం, గుద్దటి కిష్టల్, మారేపల్లి శ్రీనివాస్, మసిగుండ్ల వెంకటేష్, మట్ట భరత్ గౌడ్, జంగిలి ఆనంద్ రాజ్, గోరటి భరత్, సమీర్, శేఖర్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ ఇంటర్నేషనల్ లో 320బి

# డిస్ట్రిక్ట్ సేవలు అభినందనీయం





**బాధ్యతలు చేపట్టిన 320 బి జిల్లా నూతన కమిటీఅధ్యక్షులు శైలజా నాయర్**

**ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా అవంతి రెడ్డి**

**సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా చల్లా శ్రీనివాస్ రెడ్డి**


**కూకట్ పల్లి, జూలై 26 (క్రైమ్ మిర్రర్) :** లయన్స్ ఇంటర్నేషనల్ లో 320 బి డిస్ట్రిక్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అన్ని క్లబ్ లకు ఆదర్శంగా ఉంటాయని పి ఐ డి లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు అన్నారు. 320 బి డిస్ట్రిక్ట్ 11వ క్యాబినెట్ ఇన్స్టాలేషన్ కార్యక్రమం కొంపల్లి లోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా 320 బి నూతన గవర్నర్ శైలజ నాయర్, ఫస్ట్ వాయిస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా అవంతి రెడ్డి, సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చల్లా శ్రీనివాస్ రెడ్డి లతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పి ఐ డి లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు మాట్లాడుతూ జిల్లా గవర్నర్ గా బాధ్యతలు చేపట్టిన శైలజ నాయర్ పట్టుదలతో పని చేసే వ్యక్తిత్వం గల వారిని అన్నారు. ఆమె మార్గదర్శకంలో జిల్లాలోని క్లబ్బులు మరింత చురుకుగా సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నేత్రదానం ఆవిష్కతను గుర్తు చేస్తూ ప్రత్యేక పోస్టర్ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇన్స్టలేషన్ చైర్మన్ హలోక్ కుమార్ జ, డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్లు సెల్వ సాయిరాంరాజు, రాజేంద్రప్రసాద్, ఎస్ ఎన్ రెడ్డి, దీపక్ భట్టాచార్య, విద్యాసాగర్ రావు, విజయ్ కుమార్ శెట్టి, మోహన్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ హేమల్ కన్విద్ తదితరులు పాల్గొన్నారు.

# బతికినన్నాళ్లు నా పాట ఉంటుంది

**తెలంగాణ బోనాల జాతర గాన తోరణం పుస్తకావిష్కరణలో**

**రచయిత మన్నె మహాత్మరావు ముదిరాజ్**

గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ పోచమ్మ ఆలయ ప్రాంగణంలో ప్రముఖ కవి, రచయిత, నంది అవార్డు గ్రహీత మన్నె మహాత్మరావు ముదిరాజ్ రచించిన తెలంగాణ బోనాల జాతర -- జానపద సాంస్కృతిక గాన తోరణం--2026 పుస్తకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. సాంస్కృతిక, సాహిత్య, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరై రచయితను అభినందించారు. ప్రవీణ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో గౌతమ్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ బి. బాలరాజ్ ముదిరాజ్ గురుస్వామి ఈ గ్రంథాన్ని ప్రచురించగా, పలువురు ప్రముఖుల చేతుల మీదుగా పుస్తకావిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా మన్నె మహాత్మరావు ముదిరాజ్ మాట్లాడుతూ బతికినన్నాళ్లు నా పాట ఉంటుంది... నా కలం ఆగదు ఇప్పటివరకు 15 పుస్తకాలు రచించాను. త్వరలో మరిన్ని గ్రంథాలను పాఠకుల ముందుకు తీసుకొస్తాను అని తెలిపారు. తెలంగాణ జానపద సంస్కృతి, బోనాల పండుగ వైభవం, భక్తి సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే లక్ష్యంతో ఈ పుస్తకాన్ని రచించినట్లు పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ వైద్యులు, సాధన కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ జగన్మోహన్ ముదిరాజ్ మాట్లాడుతూ



తెలంగాణ జానపద సాహిత్యాన్ని పరిరక్షించడంలో మన్నె మహాత్మరావు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఆయన రచనలు భక్తి, సంస్కృతి, సంప్రదాయాలను ప్రజలకు చేరువ చేస్తున్నాయని అన్నారు. సీనియర్ మహిళా నాయకురాలు యాదమ్మ మాట్లాడుతూ మన్నె మహాత్మరావు సమాజానికి ఆదర్శప్రాయుడని, ఆయన రచనలు, భజనలు, కీర్తనలు విన్న ప్రతి ఒక్కరూ భక్తి పారవశ్యంలో మునిగిపోతారని పేర్కొన్నారు. నేటి ఆధునిక కాలంలో ఇలాంటి సాహిత్య సేవకులు ఉండటం అదృష్టకరమని, ఆయనకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ అమరేందర్, సీపీఐ నాయకులు పుస్తకాల నర్సింగ్‌రావు, నరసింహారెడ్డి, విద్యార్థి సంఘం నాయకుడు రామకృష్ణ, జహీరాబాద్ ఎంఆర్వో కృష్ణ, ఉత్తమ్‌కుమార్ రెడ్డి పీఏ సతీష్, కిస్మత్‌పూర్ గ్రామస్తులు, ప్రముఖ కవి, రచయిత, కళాకారుడు దుబ్బాకుల కృష్ణస్వామి, బుద్వేల్ భూషణం, మన్నె మహాత్మరావు శిష్యబృందం, మహిళలు, సాహితీ అభిమానులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జూలై 30న జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలను నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా నాగర్ కర్నూల్ జిల్లాలోనూ వర్షపాతం తగ్గిన నేపథ్యంలో గ్రామీణ ప్రజలు, రైతులను అప్రమత్తం చేయడంతో పాటు ముందస్తు చర్యలపై విస్తృత అవగాహన కల్పించేందుకు జూలై 30న జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి అధికారులకు, మండల స్థాయి అధికారులకు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు ఈ మేరకు జిల్లా కలెక్టర్ స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, ఇప్పటికే చెరువులు, రిజర్వాయర్లు, భూగర్భ జలాల నీటిమట్టాలు తగ్గుముఖం పట్టే పరిస్థితులు నెలకొనే అవకాశమున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే వ్యవసాయం, పశుసంవర్ధక రంగం, గ్రామీణ ప్రజల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికలు రూపొందించి వాటిని సమర్థవంతంగా అమలు చేయడం అత్యంత అవసరమని తెలిపారు. ఈ నేపథ్యంలో నిర్వహించే గ్రామసభల్లో రైతులు, గ్రామస్థులకు ఎల్‌నినో ప్రభావం, దాని వల్ల ఏర్పడే పరిస్థితులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



గ్రామసభల్లో ముఖ్యంగా వ్యవసాయ పంటలకు సంబంధించి ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళిక (కాంటింజెన్సీ ప్లాన్), తాగునీటి నిర్వహణ, నీటి సంరక్షణ చర్యలు, వ్యక్తిగత ఇంకుడు గుంతల నిర్మాణం, సామూహిక ఇంకుడు గుంతల ఏర్పాటు, వ్యవసాయ క్షేత్రాల్లో ఫార్మ్ పాండ్ల నిర్మాణం, పర్కొలేషన్ ట్యాంకుల ఏర్పాటు, బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలు, వర్షపు నీటి సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించి ప్రజల్లో అవగాహన పెంపొందించాలని సూచించారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో జూలై 30న గ్రామసభలను తప్పనిసరిగా నిర్వహించి, రైతులు, మహిళా సంఘాలు, యువత, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. అలాగే మండల పంచాయతీ అధికారులు (ఎంపీవోలు), మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీవోలు), డివిజనల్ పంచాయతీ అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు గ్రామసభల నిర్వహణను ప్రత్యక్షంగా పర్యవేక్షించి, ఎక్కడా నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామసభలు విజయవంతంగా నిర్వహించిన అనంతరం సంబంధిత వివరాలతో కూడిన సమగ్ర నివేదికలను జిల్లా పంచాయతీ కార్యాలయానికి వెంటనే పంపించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

# మణికొండలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ మెగా డ్రైవ్ విజయవంతం

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ వాసిరెడ్డి నరేష్**






**గండిపేట(క్రైమ్ మిర్రర్):** మణికొండ డివిజన్‌లో ఓటర్లకు సహాయ సహకారాలు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ వాసిరెడ్డి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) మెగా డ్రైవ్ విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో పలువురు ఓటర్లు పాల్గొని తమ ఓటరు వివరాల సవరణ, నమోదు ప్రక్రియను పూర్తి చేసుకున్నారు. మెగా డ్రైవ్‌లో భాగంగా శ్రీ లక్ష్మీనగర్ కాలనీ, పంచవటి కాలనీ, ఎంఐజీ చిత్రపురి కాలనీ, ఎస్ఎం సాయి హిల్స్ ప్రాంతాల్లో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశారు. ఈ హెల్ప్ డెస్క్‌ల ద్వారా ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాలను ఆన్‌లైన్‌లో సమర్పించడంతో పాటు, మొబైల్ నంబర్ అనుసంధానం లేని ఓటర్ ఐడీలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత బీఎల్ఓలను సంప్రదించి అవసరమైన ఎన్యూమరేషన్ ఫారాలను అందజేశారు. హెల్ప్ డెస్క్ సేవలను వినియోగించుకున్న పలువురు ఓటర్లు మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఫారాలను పూర్తి చేసేలా సహకరించిన వాసిరెడ్డి నరేష్ సేవలను అభినందించారు. ప్రజలకు నేరుగా అందుబాటులో ఉండి ఓటరు నమోదు ప్రక్రియను సులభతరం చేయడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి నరేష్ మాట్లాడుతూ ప్రతి అర్హత కలిగిన పౌరుడు తన ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రజాస్వామ్య బలోపేతానికి ఎంతో అవసరమని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ తరఫున మణికొండ డివిజన్‌లోని వివిధ కాలనీల్లో హెల్ప్ డెస్క్‌లను కొనసాగిస్తూ ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అర్హులైన ఓటర్లు తమ ఓటరు వివరాలను సరిచూసుకుని, అవసరమైన ఎన్యూమరేషన్ ఫారాలను సకాలంలో సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# గోల్కొండ తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్





**గండిపేట(క్రైమ్ మిర్రర్):** గోల్కొండలో బోనాల జాతర సందర్భంగా నిర్వహించిన గోల్కొండ తొట్టెల ఊరేగింపు భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా జరిగింది. కళా సిండికేట్ ఆధ్వర్యంలో బంజారా దర్వాజా వద్ద ఉన్న హనుమాన్ మందిర్ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ మక్తాల కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం ప్రారంభమైన ఈ ఆధ్యాత్మిక వేడుకలో ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ పాల్గొని భక్తులతో కలిసి తొట్టెల ఊరేగింపులో సందడి చేశారు. అనంతరం అమ్మవారి ఆశీస్సులు తీసుకుని రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో రాఘవ్, రాహుల్, ఎల్.ఎన్.ఆర్ , వరుణ్ తేజ్తో పాటు పలువురు నిర్వాహకులు, బీజేపీ నాయకులు, స్థానిక ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని బోనాల ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గోల్కొండ బోనాల జాతరలో భాగంగా జరిగిన తొట్టెల ఊరేగింపు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకోగా, భక్తుల జైజైధ్వానాలతో

# జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు విజయవంతం






**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించనున్న 12వ తెలంగాణ రాష్ట్ర యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్--2026కు జిల్లా జట్టు ఎంపిక కోసం ఆదివారం కల్వకుర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ సెలెక్షన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లా నలుమూలల నుంచి వంద మందికి పైగా క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అండర్-18 బాల, బాలికల విభాగాలకు సంబంధించిన ఈ ఎంపిక పోటీలను జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు అంకిత్ మీడియా తరఫున స్పోర్ట్స్ కిట్‌లను స్పాన్సర్ చేయనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. జిల్లా స్థాయి ఎంపికల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు డాక్టర్ సోలపోగుల స్వాములు ప్రశంసాపత్రాలు, బహుమతులను అందజేసి అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ జిల్లా క్రీడాకారులు రాణించి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ విజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు, ఉపాధ్యక్షుడు అంజయ్య, టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీదింటి సురేందర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్, ఉపాధ్యాయులు, పీడీలు, పీఈటీలు, సీనియర్ క్రీడాకారిణి నిరంజనమ్మ, తల్లిదండ్రులు నారాయణ, తురాబ్, భీమయ్య, జ్యోతి, భారతి, లక్ష్మణ్, తిరుపతయ్య, శేఖర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీలో ఎస్ఐఆర్‌పై అవగాహన కార్యక్రమం

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** మణికొండ డివిజన్ పరిధిలోని హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి అర్హుడైన ఓటరు భాగస్వామి కావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మణికొండ మాజీ కౌన్సిలర్ కె. రామకృష్ణారెడ్డి, మణికొండ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొడ్డోలు శ్రీరాములు పాల్గొని కమ్యూనిటీ వాసులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఓటరు ఎస్ఐఆర్‌కు సంబంధించిన దరఖాస్తు ఫారాలను స్వీకరించి, అవసరమైన పూర్తి వివరాలను సక్రమంగా నమోదు చేసి సంబంధిత బీఎల్ఓలకు అందజేయాలని సూచించారు. ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు సక్రమంగా నమోదు కావాలంటే ప్రజలు ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఎస్ఐఆర్ ప్రక్రియపై కమ్యూనిటీ వాసులకు అవగాహన కల్పించి, దరఖాస్తుల నింపే విధానం, అవసరమైన పత్రాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీ నివాసితులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి ఓఆర్ఆర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం

**వెనుక నుంచి కారును ఢీకొట్టిన వాటర్ ట్యాంకర్, ఒకరికి తీవ్ర గాయాలు**






**గండిపేట(క్రైమ్ మిర్రర్):** నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్)పై ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు కాగా, మరో నలుగురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వెనుక నుంచి వేగంగా వచ్చిన వాటర్ ట్యాంకర్ కారును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం టి ఎస్07హెచ్వి5222 నంబర్ గల కారులో మణ్యగూడకు చెందిన జగన్ రెడ్డి (43)తో పాటు మొత్తం ఐదుగురు ప్రయాణిస్తుండగా, వెనుక నుంచి వచ్చిన టిఎస్08యుసి9308 నంబర్ గల వాటర్ ట్యాంకర్ కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులోని ఒకరికి తీవ్ర గాయాలు కాగా, మిగిలిన వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రుడిని వెంటనే ఓఆర్ఆర్ అంబులెన్స్ ద్వారా ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రమాదానికి కారణమైన వాటర్ ట్యాంకర్‌ను అభిషేక్ (28) నడుపుతున్నట్లు అధికారులు తెలిపారు. ట్యాంకర్ డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాలేదు. ప్రాథమిక విచారణలో వాహనాల వేగం సుమారు 80 కిలోమీటర్ల వేగంతో ఉండగా, లేన్ మార్పు సమయంలో వెనుక నుంచి ట్యాంకర్ కారును ఢీకొట్టినట్లు గుర్తించారు. ఘటన అనంతరం ఓఆర్ఆర్ ప్యాట్రోలింగ్ సిబ్బంది, మొబైల్-2 బృందం, ఓఆర్ఆర్ రికవరీ వాహనం, అంబులెన్స్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.




# మణికొండ బీజేపీ కార్యాలయంలో ప్రధాని మోదీ మన్ కీ బాత్ 136వ ఎపిసోడ్ వీక్షణ

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** మణికొండలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించిన 136వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి పలు ముఖ్యాంశాలపై ప్రసంగించారు. కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమర జవాన్లకు ఘన నివాళులు అర్పిస్తూ, సరిహద్దుల్లో ఎత్తైన పర్వత ప్రాంతాల్లో దేశ రక్షణ కోసం సేవలందిస్తున్న భారత సైనికుల ధైర్యసాహసాలను కొనియాడారు. భారత నావికాదళంలో స్వదేశీ సాంకేతికతతో నిర్మించిన ఐఎన్ఎస్ విక్రాంత్ చేరిక దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ యుద్ధనౌక నిర్మాణంలో భాగమైన ఇంజినీర్లు, డీఆర్‌డీఓ శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణుల సేవలను ప్రశంసిస్తూ, ఆత్మనిర్భర్ భారత్ దిశగా యువత నైపుణ్యం, ఆత్మవిశ్వాసానికి ఇది నిదర్శనమని అన్నారు. వర్షపు నీటిని ప్రతి ఒక్కరూ సంరక్షించి భావితరాలకు అందించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. క్రీడల్లో భారత కీర్తిని చాటుతున్న పీవీ సింధు జపాన్‌లో టైటిల్ గెలవడం, లార్డ్స్‌లో భారత మహిళల క్రికెట్ జట్టు టెస్ట్ విజయం సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే 1983లో ఇదే లార్డ్స్ మైదానంలో భారత్ తొలి ప్రపంచకప్ గెలిచిన చారిత్రక ఘట్టాన్ని గుర్తు చేశారు. అంతరిక్ష రంగంలో విక్రమ్ మిషన్ విజయాలను ప్రస్తావిస్తూ, విజ్ఞాన శాస్త్రాల్లో భారత యువత ప్రతిభను కొనియాడారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్‌లలో భారత విద్యార్థులు సాధించిన పతకాలు దేశానికి గర్వకారణమని అన్నారు. జమ్మూ-కాశ్మీర్‌లో గడ్డితో తయారుచేసే సంప్రదాయ చాపల ప్రత్యేకతను వివరించిన ప్రధాని, స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించే వోకల్ ఫర్ లోకల్ కార్యక్రమానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. గణేష్ ఉత్సవాల్లో మట్టితో తయారుచేసిన పర్యావరణహిత వినాయక విగ్రహాలను మాత్రమే వినియోగించాలని సూచించారు. ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి ప్రకృతిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. అలాగే మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకోవాలని, ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటాలని దేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బి. రవికాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు చిలుకూరి బీరప్ప, వైస్ ప్రెసిడెంట్ డి. రాజేష్ తోపాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వర్షం కొరకు కోదాడ క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు

**కోదాడ జులై 26 క్రైమ్ మిర్రర్ :** కోదాడ: స్థానిక నయా నగర్ బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ వి. యేసయ్య ఆధ్వర్యంలో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ యేసయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో సరైన వర్షపాతం లేకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయని, కాలువల ద్వారా నీరు అందక సాగు భూములు బీడుగా మారుతున్నాయని, ఎండిపోయిన పంటలను చూసి రైతులు కన్నీరు పెట్టుకుంటున్న దయనీయ పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం ముగింపు దశకు చేరుకున్నప్పటికీ ఆశించిన మేర వర్షాలు లేకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో దేవుడు తన కృపను చూపి రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిపించి, రైతులకు ఉపశమనం కలిగించాలని ప్రార్థించారు. ఈ ప్రత్యేక ప్రార్థనలో సంఘంలోని చిన్నపిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఏకమనస్సుతో పాల్గొని, రైతుల సంక్షేమం, పంటల అభివృద్ధి, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని హృదయపూర్వకంగా దేవునికి ప్రార్థనలు సమర్పించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉమ్మడి ఖమ్మం జిల్లా హ్యాండ్ బాల్ కార్యవర్గం ఎన్నిక

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం :** ఉమ్మడి ఖమ్మం జిల్లా హ్యాండ్ బాల్ కార్యవర్గాన్ని ఖమ్మం సితార హోటల్ లో ఎన్నికల నిర్వహించడం జరిగినది . ఈ ఎన్నికకు తెలంగాణ రాష్ట్ర అండ్ బాల్ అసోసియేషన్ నుండి అబ్జర్వర్ గా కే రమేష్ జిల్లా కోర్సు అథారిటీ అబ్జర్వర్ గా ఎండి గౌస్ ఒలింపిక్ అసోసియేషన్ నుండి ఉప్పల్ రెడ్డి రమేష్ అడ్డక్ కమిటీ సీనియర్ హ్యాండబాల్ కే. లక్ష్మయ్య వారి ఆధ్వర్యంలో ఎన్నికలు ఎలక్షన్ ఆఫీసర్స్

**గుడిమెట్ల బాల సైదులు**

నార్లపాటి అరుణ్ కుమార్ గోరింట్ల శాంతరావు లు అధికారకంగా నిర్వహించారు. అధ్యక్షులుగా బి అశోక్ రెడ్డి , ప్రధాన కార్యదర్శిగా వరికూటి మోహన్ కోశాధికారిగా కోపల ప్రసాద్, ఉపాధ్యక్షులుగా బందెల భాస్కర్ రావు బ్రహ్మానందరెడ్డి ఆర్ కృష్ణమూర్తి, కే అనిల్, జాయింట్ సెక్రెటరీలుగా సంద్రా నితిన్, లింగాల బాలరాజు, ఇనప నూరి రామాంజనేయులు, జెట్టి రామకృష్ణ , కార్యనిర్వాహక సభ్యులుగా దర్మ బిక్షం, రామారావు, నవీన్ కుమార్ లను ఎన్నికల అధికారుల ఆధ్వర్యంలో ఓటింగ్ జరిపి ఎన్నిక నిర్వహించడం జరిగినది . ఎన్నిక అనంతరం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారి చైర్మన్ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి విద్యర్థులు యువతి యువకులను హ్యాండ్ బాల్ పై మక్కువ చుపేటువంటి వారందరినీ మండల స్థాయిలో గుర్తించి జిల్లా స్థాయి వరకు తీసుకొచ్చి జిల్లా నుండి రాష్ట్రస్థాయికి పంపి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు మంచి పేరు తెచ్చే విధంగా కృషి చేస్తామని అన్నారు . చైర్మన్ గా మెండెం కిరణ్ కుమార్ ని ఎన్నుకోవడం జరిగినది .




క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 27-7-2026


# మిసైల్ మ్యాన్ డాక్టర్ ఏ. పి. జె. అబ్దుల్ కలాం [జూలై 27] 11 వ వర్ధంతి

**మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా**

**వింగ్స్ ఆఫ్ ఫైర్ పుస్తక రచయిత**

**కలలు కనండి ఆ కలను ఆలోచనలుగా మార్చి ఆ ఆలోచననే కార్యరూపం దాల్చండి**



క్రైమ్ మిర్రర్ ఖమ్మం : భారతదేశాన్ని ప్రపంచ రక్షణ రంగంలో స్వావలంబన వైపు నడిపించిన మహాశాస్త్రవేత్తగా కలాం చరిత్రలో నిలిచిపోయారు. దేశీయ క్షిపణి సాంకేతికతకు ఆయన అందించిన నాయకత్వం ప్రొఫెసర్ ఏపీజే అబ్దుల్ కలాంకు 'మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా' అనే గౌరవ బిరుదు లభించింది. భారత సమీకృత మార్గదర్శక క్షిపణి అభివృద్ధి కార్యక్రమానికి సారథ్యం వహించి పృథ్వీ, అగ్ని, ఆకాశ్, త్రిశూల్, నాగ్ వంటి స్వదేశీ క్షిపణుల అభివృద్ధికి మార్గనిర్దేశం చేశారు. ఈ విజయాలు భారత రక్షణ సామర్థ్యాన్ని కొత్త శిఖరాలకు చేర్చాయి. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)లో పనిచేసిన రోజుల్లో దేశ తొలి స్వదేశీ ఉపగ్రహ వాహక నౌక ఎస్ఎల్వీ-3 అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. 1980లో రోహిణి ఉపగ్రహాన్ని విజయవంతంగా భూకక్ష్యలో ప్రవేశపెట్టడం భారత అంతరిక్ష చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది. రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థలో శాస్త్రవేత్తగా, సలహాదారుగా పనిచేస్తూ భారత రక్షణరంగ సాంకేతిక స్వావలంబనను అందించారు.

1998లో జరిగిన పోఖ్రాన్-II అణు పరీక్షల విజయవంతమైన నిర్వహణలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఆ విజయంతో భారతదేశం ప్రపంచానికి తన వ్యూహాత్మక శక్తిని చాటిచెప్పింది. శాస్త్రవేత్తగా ఆయన కృషి భారత భద్రతను బలోపేతం చేయడమే కాకుండా, యువతలో విజ్ఞానశాస్త్రంపై అపార ఆసక్తిని కలిగించింది. 1998లో కలాం-రాజు స్టెంట్, కలాం-రాజు టాబ్లెట్ వంటి తక్కువ ఖర్చుతో కూడిన వైద్య పరికరాల అభివృద్ధికి తోడ్పడ్డారు. ఇండియా 2020, వింగ్స్ ఆఫ్ ఫైర్, ఇగ్నైటెడ్ మైండ్స్, మిషన్ ఇండియా, ట్రాన్సెండెన్స్ వంటి పుస్తకాల ద్వారా యువతకు స్ఫూర్తినిచ్చారు. ఆయన ప్రసిద్ధ సందేశం: 'కలలు కనండి... ఆ కలలే ఆలోచనలుగా మారి, ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.' రాష్ట్రపతి పదవిలో ఉన్నప్పటికీ ప్రతి పర్యటనలో విద్యార్థులతో సమావేశమవడాన్ని తప్పనిసరిగా భావించేవారు. 'యువతే భారత భవిష్యత్తు' అనే నమ్మకంతో జీవితాంతం విద్యార్థులను ప్రేరేపించారు. ప్రజల రాష్ట్రపతి గా చిరస్థాయిగా గుర్తింపు పొందారు. 2015 జూలై 27న,మేఘాలయలోని షిల్లాంగ్ వేదికపై విద్యార్థులకు నివసించదగిన భూమి గురించి ఉపన్యాసం చేస్తూనే ఆయన కుప్పకూలిపోయారు. బోధిస్తూ జీవితాన్ని ముగించిన అరుదైన ఉపాధ్యాయుడిగా చరిత్రలో నిలిచిపోయారు. భౌతికంగా దూరమైనా ప్రతి భారతీయ యువకుడి కలలో ప్రతి శాస్త్రవేత్త సంకల్పంలో,ప్రతి విద్యార్థి ఆశయంలో కలాం చిరంజీవిగానే ఉంటారు. భారతదేశానికి క్షిపణి శక్తినిచ్చిన 'మిసైల్ మ్యాన్', యువతకు ఆత్మవిశ్వాసాన్ని నూరిపోసిన 'పీపుల్స్ ప్రెసిడెంట్',భావితరాలకు నిత్యస్ఫూర్తిగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం శాశ్వతంగా నిలిచిపోతారు.

# మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని విమర్శించే స్థాయి నీది కాదు

**అధిష్టానం మీకు టికెట్ ఇస్తే కోమటిరెడ్డి బ్రదర్స్ ఇంటికి పదే పదే ఎందుకు తిరిగావు**

**దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి గెలువు సామెల్**

**కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు ముందుగుల బాలకృష్ణ**

**జిల్లా కార్యవర్గ సభ్యులు కత్తుల లక్ష్మయ్య**




**సంస్థాన్ నారాయణపురం, జూలై 26(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దళిత నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మొన్న పత్రికా విలేకరుల సమావేశంలో కోమటిరెడ్డి బ్రదర్స్ పై మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని విమర్శించే స్థాయి మీకు ఉందా? ఆలోచించుకోవాలి..ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో మీరు ఎవరు? కొమటిరెడ్డి బ్రదర్స్ పేరు చెప్పకుండా అధిష్ఠానం మీకు టికెట్ ఇచ్చిందా?అధిష్ఠానం మీకే టికెట్ ఇవ్వాలని ముందే నిర్ణయించి ఉంటే, కోమటిరెడ్డి బ్రదర్స్ ఇంటికి పదేపదే ఎందుకు వెళ్లారు? కోమటిరెడ్డి బ్రదర్స్ అనుచరులు మీకు అండగా నిలవకపోతే, రాజగోపాల్ రెడ్డి స్వయంగా ప్రచారం చేసి, వందల మందికి ఫోన్ చేసి మీ గెలుపు కోసం కృషి చేసిన విషయం అంత త్వరగా మర్చిపోతే ఎట్లా? "ఏరు దాటాక ఓడ మల్లయ్య... ఏరు దాటాక బోడ మల్లయ్య" అన్నట్టుగా ఉంది నీ పరిస్థితి ...రాజగోపాల్ రెడ్డి చెప్పింది ఒక్కటే---అందరినీ కలుపుకొని, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లండి అని. అందులో తప్పు ఏముంది? ఇప్పుడు మీరు "రాజకీయ చావుదెబ్బ కొడతా" అని సవాళ్లు విసురుతున్నారు. దమ్ముంటే మాటల్లో కాదు, చేతల్లో చూపించండి. దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, కొమటిరెడ్డి బ్రదర్స్ అనుచరుల మద్దతు లేకుండా ప్రజల తీర్పు కోరండి. అప్పుడు ఎవరి బలం ఎంతుందో ప్రజలే చెబుతారు. ఇతరులను విమర్శించే ముందు ఆత్మపరిశీలన చేసుకోవాలి. పార్టీలు ఏండ్ల తరబడి జెండా మూసి సేవ చేస్తున్న వారికి పార్టీ పదవులు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని చెప్పటం తప్పు. టిఆర్ఎస్ లో ఉండి మొఖం చెల్లక కాంగ్రెస్కు వచ్చి ఎమ్మెల్యేవు కాలేదా. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చి ఎమ్మెల్యే చేసినందుకు కోమటిరెడ్డి బ్రదర్స్ మీరు చేసే కామెంట్స్ మీ చిత్తశుద్ధికి నిదర్శనం. ఉద్యమకారునివని చెప్పుకునే నీవు ఒక్కసారి మాత్రమే భాష చేసుకో బ్రదర్. కోమటిరెడ్డి బ్రదర్స్ ఎప్పుడూ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నాయకులను ప్రోత్సహించారు. మొన్న చిరుమర్తి లింగయ్య , ఇప్పుడు నువ్వు ఎస్సీ సామాజిక వర్గాన్ని ఎవ్వరూ నమ్మకుండా చేస్తున్నారు... మన సక్కదనం చూసుకో.... ఒకసారి ఎంపీ, ఒకసారి ఎమ్మెల్సీ, రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తిని, ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, మంత్రిగా పనిచేసిన నాయకుడిని ఉద్దేశించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకుని కాంగ్రెస్ పార్టీకి సేవలందించు. రాజగోపాల్ రెడ్డి ఒక పిలుపు ఇస్తే రాజకీయంగా పరిస్థితులు ఎలా మారతాయో ప్రజలకు తెలుసు. కాబట్టి బెదిరింపుల రాజకీయాల కంటే, కార్యకర్తల మనసు గెలుచుకో. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు ముందు గుల బాలకృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులు కత్తుల లక్ష్మయ్య మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎర్ర వెంకటేశం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులుఎర్ర సైదులు పిట్ట కృష్ణ సరిపల్లి సత్యనారాయణ సిరి పంగి బాలకృష్ణ కత్తుల మల్లయ్య ముత్యాల శ్రీనివాసులు మంచాల హిమాలయన్ దవుల నరసింహ ముత్యాల నరసింహ లింగ వారి గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు కత్తుల విజయకుమార్ కత్తుల లింగయ్య సిరిపంగి నవీన్ సిరిపంగి శ్రీకాంత్ సిరిపంగి సాయి తదితరులు పాల్గొని తీవ్రంగా ఖండించడం జరిగింది.

# గ్రామీణ వైద్యుల సంక్షేమాన్ని విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

**ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి**

**తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసరి నరేష్**




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** గ్రామీణ వైద్యుల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని, గ్రామీణ వైద్యులకు ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను త్వరతగతిన నెరవేర్చాలని తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసరి నరేష్ డిమాండ్ చేశారు. మండలంలోని గ్రామీణ వైద్యుల శిక్షణ తరగతులను అదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గ్రామీణ వైద్యులకు జీఓ 428 తీసుకువచ్చి గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చారని అన్నారు. రద్దు చేసిన జీఓను వునరుద్ధరించి గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చి కాంగ్రెస్ చిత్తశుద్ధి చాటుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో గ్రామీణ వైద్యులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. గ్రామీణ వైద్యులకు చట్టబద్ధ గుర్తింపు కల్పించాలని అన్నారు. ఆర్ఎంపీలపై జరుగుతున్న వేధింపులు, అక్రమ కేసులు, దాడులను పూర్తిగా నిలిపివేయాలని అన్నారు. గ్రామీణ వైద్యుల సంక్షేమానికి ప్రత్యేక విధానం రూపొందించి, ప్రభుత్వంతో చర్చలు ప్రారంభించాలని కోరారు. గ్రామీణ ఆరోగ్య వ్యవస్థలో తగిన స్థానం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరి నరసింహరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నవరపు నాగేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నారోపోగు వీరభద్రం, జిల్లా అధ్యక్షులు మద్రి నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు చాపలమడుగు నాగేశ్వరరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు శీలం బాలకృష్ణరెడ్డి, జిల్లా న్యాయ సలహాదారులు కాకాటి కరుణాకర్, జిల్లా సాంస్కృతిక అధ్యక్షులు తుప్పాతి శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ మారుతి సంవత్, జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంపల్లి సురేష్, మండల అధ్యక్షులు గుర్రం సురేష్, మండల ఉపాధ్యక్షులు మాతంగి రామ్ కిరణ్, ప్రధాన కార్యదర్శి ఘట్టం వంశీ, కార్యవర్గ సభ్యులు మరీదు వినయ్, గౌరవ అధ్యక్షులు మణిరాజ్ కార్యవర్గ సభ్యులు గోపి, ఏ ఏసు పోగు డేవిడ్, పండు, పరుశురాం, రామకృష్ణ, ఆయా మండలాల నాయకులు బత్తుల రాజ్ కుమార్ , ఆర్ వి బి చారీ, కొరకప్పు వెంకటేష్, దోర్నాల లోకేష్,కోట సురేష్, చక్రి తదితరులు పాల్గొన్నారు.



# కార్గిల్ విజయ్ దివాస్



**ఆత్మకూరు(ఎం)జూలై26/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఆదివారం రోజు ఆత్మకూరు గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివాస్ విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# లారీ ఢీకొని యువకుడి మృతి

**ఇద్దరికి గాయాలు.. డ్రైవర్‌పై కేసు నమోదు**





మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, జులై 26: మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామ శివారు జంకుతండా ఎక్స్‌రోడ్డు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందగా, మరో ఇద్దరు గాయపడ్డారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని బాపూజీనగర్‌కు చెందిన గుడుగుంట్ల విజయ్ ప్రసాద్ (31) తన స్నేహితుడు కొండ అజయ్‌తో కలిసి బైక్‌పై కోదాడ--జడ్చర్ల జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్నాడు. జంకుతండా వైపు వెళ్లేందుకు అజయ్ బైక్‌ను మలుపు తిప్పే క్రమంలో వెనుక నుంచి అతివేగంగా వచ్చిన లారీ బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో విజయ్ ప్రసాద్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. అజయ్‌తో పాటు మరో యువకుడికి గాయాలు కావడంతో స్థానికులు వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి గుడుగుంట్ల మల్లేశం ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ గొల్ల ప్రకాష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

# గురుకులానికి వెళ్తానని వెళ్లిన గృహిణి అదృశ్యం



మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, జులై 26: గురుకుల పాఠశాలలో చదువుతున్న కుమారుడిని చూసి వస్తానంటూ ఇంటి నుంచి వెళ్లిన గృహిణి అదృశ్యమైన ఘటన మిర్యాలగూడ మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడ మండలం అన్నారం గ్రామానికి చెందిన కిలారీ అనిత (33) ఈ నెల 13న కేతేపల్లి మండలం బొప్పారం గురుకుల పాఠశాలలో చదువుతున్న తన కుమారుడు శివసాయిని చూసేందుకు వెళుతున్నానని కుటుంబ సభ్యులకు చెప్పి ఇంటి నుంచి బయలుదేరింది. అనంతరం విజయవాడకు వెళ్తున్నట్లు భర్త జానకిరాములుకు సమాచారం ఇచ్చింది. అప్పటి నుంచి ఆమె స్వగ్రామమైన అన్నారం గానీ, పుట్టినిల్లు త్రిపురారం మండలం మద్రిగూడ గానీ చేరుకోలేదు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పలుచోట్ల గాలించినా ఆచూకీ లభించకపోవడంతో ఆదివారం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ తెలిపారు. అనిత సుమారు ఐదు అడుగుల ఎత్తు ఉండి, బయటకు వెళ్లే సమయంలో పంజాబీ డ్రెస్ ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆమె ఆచూకీ తెలిసిన వారు భర్త 9347838070 లేదా రూరల్ ఎస్ఐ 8712670189కు సమాచారం అందించాలని కోరారు.

# టెక్నాలజీ దిగ్గజం శాంసంగ్ కీలక నిర్ణయం..

## అమెరికాలో భారీగా ఉద్యోగాల కోత




ప్రముఖ టెక్నాలజీ దిగ్గజం శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ (ాఖఎంబఅస్త్ర జుశ్రీవఏీతీశీఅఱఎం) అమెరికా (ఖుాూ) లో తన కార్యకలాపాలను పునర్వ్యవస్థీకరించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. న్యూజెర్సీ (చీవష జీవతీంవఎ) లోని తన శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ అమెరికా (ఎస్ఈఏ) ప్రధాన కార్యాలయాన్ని టెక్సాస్‌కు తరలించడంతో పాటు, పెద్ద ఎత్తున ఉద్యోగాల కోతను ప్రకటించింది. ఈ మార్పుల వల్ల వందలాది మంది ఉద్యోగులపై ప్రభావం పడనుంది. ప్రధాన కార్యాలయాన్ని న్యూజెర్సీలోని ఎంగిల్‌వుడ్ క్లిఫ్స్ నుంచి టెక్సాస్‌లోని ప్లానోకు తరలించే ప్రక్రియలో భాగంగా 739 ఉద్యోగాలపై ప్రభావం పడుతుందని శాంసంగ్ ధృవీకరించింది. వీరిలో ఎక్కువ మందికి టెక్సాస్‌కు మారేందుకు అవకాశం కల్పించగా.. ఆసక్తి చూపని వారిని విధుల నుంచి తొలగించారు. దీనికి అదనంగా టెక్సాస్‌లోని ప్లానో కార్యాలయంలో మొబైల్ విభాగంతో సహా సుమారు 100 మంది ఉద్యోగులను కూడా తొలగించినట్లు కంపెనీ అంతర్గత పత్రాల ద్వారా వెల్లడైంది. జూన్ 30న సంస్థ వ్యాప్తంగా ఉద్యోగాల కోత ఉంటుందని ఉద్యోగులకు సమాచారం అందినట్లు తెలుస్తోంది. గత కొన్ని వారాలుగా 30 మందికి పైగా సీనియర్ సేల్స్, మార్కెటింగ్ సిబ్బంది తాము కంపెనీని వీడుతున్నట్లు లింక్డ్‌ఇన్‌లో పోస్టులు పెట్టారు. ఈ మార్పులపై శాంసంగ్ స్పందిస్తూ.. 'వివిధ బృందాలను ఒకేచోటికి తీసుకురావడం ద్వారా సంస్థాగత సామర్థ్యాన్ని పెంచేందుకు, మెరుగైన సహకార వాతావరణాన్ని సృష్టించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాం. వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ, ఏఐ ఎకోసిస్టమ్‌లో భాగం కావాలనే లక్ష్యంతోనే టెక్సాస్‌కు మారుతున్నాం' అని వివరించింది. ఇది ప్రపంచవ్యాప్త పునర్వ్యవస్థీకరణ కాదని, కేవలం అమెరికాలోని కార్యకలాపాలను ప్రస్తుత వ్యాపార ప్రాధాన్యతలకు అనుగుణంగా మార్చడమేనని స్పష్టం చేసింది.



## కార్గిల్ విజయ్ దివస్ వేడుకల్లో కోటపాటి రుక్మారావుకు ఘన సన్మానం

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో :** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో గల ఫ్రీడమ్ పార్క్ లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో దళిత రత్న అవార్డు గ్రహీత హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావును శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ రామోజీ రమేష్ జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ చంద్రశేఖర్ మాజీ సైనిక్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రచార కార్యదర్శి ఎస్ఎం అరుణ్ కుమార్ ఈఎస్ఎం అసోసియేషన్ ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు గోపాల్ రావు అధ్యక్షులు సుభాని మాజీ సైనిక్ ఉద్యోగులు హనుమంతరావు ఎన్.రమేష్ మాజీ సైనికులు తదితరులు పాల్గొని కార్గిల్ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ ఈ సన్మానం తనకు లభించిన విలువైన గుర్తింపుగా భావిస్తున్నానని తనను గౌరవించిన మాజీ సైనిక్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన కార్గిల్ అమరవీరుల త్యాగం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు.

## పిల్లల కోసం టెస్లా బైక్.. రూ.20 వేలు మాత్రమే!

ఎలక్ట్రిక్ కార్ల తయారీలో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న టెస్లా ఇప్పుడు పిల్లల కోసం ఒక ప్రత్యేకమైన బ్యాలెన్స్ బైక్‌ను లాంచ్ చేసింది. ఈ విషయాన్ని కంపెనీ అధికారికంగా తన ఎక్స్ ఖాతాలో వెల్లడించింది. నిజానికి టెస్లా కంపెనీ.. పెద్దవాళ్లకు ఎలక్ట్రిక్ బైక్ లాంచ్ చేస్తుందని చాలామంది ఎదురుచూశారు. కానీ సంస్థ మాత్రం చిన్నారులను దృష్టిలో ఉంచుకుని ఈవీ సైకిల్ విడుదల చేసింది. ఈ బ్యాలెన్స్ బైక్‌ను 2 నుంచి 5 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లల కోసం రూపొందించారు. టెస్లా బ్యాలెన్స్ బైక్‌లో పెడల్స్, చైన్ లేదా ఎలక్ట్రిక్ మోటార్ వంటివి ఉండవు. కేవలం పిల్లలు తమ కాళ్లతో బైక్‌ను ముందుకు కదిలిస్తూ బ్యాలెన్స్, హ్యాండిల్ తిప్పడం నేర్చుకునేలా తయారు చేశారు. ఇది ఒక ప్రత్యేకమైన డిజైన్ పొందుతుంది. ఇందులో మెగ్నీషియం అల్లాయ్ ఫ్రేమ్ ఉపయోగించడం వల్ల పిల్లలు సులభంగా నడపగలరు. బైక్‌పై టెస్లా లోగో, ముందు భాగంలో కంపెనీ గుర్తు కూడా ఉన్నాయి. ఈ బైక్ ధర 225 డాలర్లు (సుమారు రూ.20 వేలు). సాధారణ పిల్లల బ్యాలెన్స్ బైక్‌లతో పోలిస్తే దీని ధర కొంత ఎక్కువే. అయితే ప్రీమియం బ్రాండ్ల బైక్‌లతో పోలిస్తే.. టెస్లా ధర కూడా అదే స్థాయిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ బైక్ సీటు ఎత్తును పిల్లల పెరుగుదలకు అనుగుణంగా ఐదు రకాలుగా మార్చుకునే సౌకర్యం ఉంది. గరిష్టంగా 35 కిలోల బరువు ఉన్న పిల్లలు దీనిని ఉపయోగించవచ్చు. బైక్‌ను అసెంబుల్ చేసుకోవడానికి అవసరమైన టూల్స్ కూడా ప్యాకేజీలో అందిస్తారు.

## ఐపీవో బాటలో మేక్ మై ట్రిప్ ఇండియా

ట్రావెల్ బుకింగ్ ప్లాట్‌ఫాం మేక్‌మైట్రిప్ ఇండియా (ఎంఎంటీ ఇండియా) పబ్లిక్ ఇష్యూ సన్నాహాల్లో ఉంది. ఇందుకు సంబంధించి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి కాన్ఫిడెన్షియల్ ప్రాతిపదికన ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను సమర్పించింది. దీని ప్రకారం.. కంపెనీ మాతృ సంస్థ మేక్‌మైట్రిప్, దాని అనుబంధ సంస్థ ఐబిబో గ్రూప్ హోల్డింగ్స్ కొంత వాటాలను విక్రయించనున్నాయి. తద్వారా వచ్చిన నిధులు దీర్ఘకాలిక వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఉపయోగపడనున్నాయి. ఐపీవో అనంతరం కూడా మేక్‌మైట్రిప్‌కి ఎంఎంటీ ఇండియా అనుబంధ సంస్థగానే కొనసాగుతుంది.

## పార్లమెంట్‌లో 'ఆదాయ పన్ను సవరణ బిల్లు-2026'

కేంద్ర ప్రభుత్వం రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కీలకమైన ఆర్థిక సంస్కరణను చట్టరూపంలోకి తీసుకురావడానికి సిద్ధమవుతోంది. ఇటీవల జారీ చేసిన ఒక అత్యవసర ఆర్డినెన్స్ స్థానంలో.. 'ఆదాయ పన్ను (సవరణ) బిల్లు, 2026'ను ప్రవేశపెట్టేందుకు ముసాయిదాను సిద్ధం చేసింది. జులై 20 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ సెషన్‌లో ఈ బిల్లుకు ప్రాధాన్యత లభించనుంది. ఈ ప్రతిపాదిత చట్టం ద్వారా గత నెల (జూన్ 5, 2026) కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'ఆదాయ పన్ను (సవరణ) ఆర్డినెన్స్, 2026'ను భర్తీ చేయనున్నారు. పార్లమెంట్ సమావేశాలు లేని సమయంలో తక్షణ నివారణ చర్యల కోసమై రాజ్యాంగంలోని ఆర్టికల్ 123 ప్రకారం లభించిన ప్రత్యేక అధికారాల ద్వారా రాష్ట్రపతి ఉత్తర్వులతో ఈ ఆర్డినెన్స్‌ను అమల్లోకి తెచ్చారు. ఇది ఏప్రిల్ 1, 2026 నుంచి పాత తేదీతో వర్తిస్తుంది.

## ఎయిర్‌టెల్ సైలెంట్ షాక్! పాపులర్ ప్లాన్ తొలగింపు




దేశీయ టెలికాం దిగ్గజం ఎయిర్‌టెల్ తన పోస్ట్‌పెయిడ్ పోర్ట్‌ఫోలియోలో కీలక మార్పు చేసింది. వ్యక్తిగత వినియోగదారుల కోసం అందుబాటులో ఉన్న రూ.549 పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌ను సైలెంట్‌గా తొలగించింది. ప్రస్తుతం ఈ ప్లాన్ ఎయిర్‌టెల్ అధికారిక వెబ్‌సైట్‌తో పాటు ఎయిర్‌టెల్ థ్యాంక్స్ యాప్‌లో కూడా కనిపించడం లేదు. అయితే ఈ మార్పుపై కంపెనీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. ఈ నిర్ణయంతో ఇప్పుడు కొత్త పోస్ట్‌పెయిడ్ వినియోగదారులకు రూ.449 వ్యక్తిగత ప్లాన్ ఎంట్రీ-లెవల్ ఎంపికగా మిగిలింది. మరోవైపు, రూ.549 కంటే ఎక్కువ ప్రయోజనాలు కోరుకునే కస్టమర్లు నేరుగా రూ.699 ఫ్యామిలీ ప్లాన్‌ను ఎంచుకోవాల్సి వస్తుంది. దీంతో ఎయిర్‌టెల్ తన అధిక ధరల ఫ్యామిలీ ప్లాన్‌ల వైపు వినియోగదారులను మళ్లించే ప్రయత్నం చేస్తోందని టెలికాం రంగ నిపుణులు భావిస్తున్నారు.

**రూ.449 ప్లాన్‌లో ఏమున్నాయి?**

రూ.449 వ్యక్తిగత పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లో అపరిమిత 4+/5+ డేటా, అన్‌లిమిటెడ్ లోకల్, ఎస్టీడీ, నేషనల్ రోమింగ్ కాల్స్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు లభిస్తాయి. అదనంగా 3 నెలల ఎయిర్‌టెల్ ఎక్స్‌ట్రీమ్ ప్లే ప్రీమియం, 6 నెలల పాటు 100 +దీ గూగుల్ వన్ క్లౌడ్ స్టోరేజ్, ఏడాది పాటు అడోబ్ ఎక్స్‌ప్రెస్ ప్రీమియం, ఉచిత హలో ట్యూన్స్, బ్లూ రిబ్బన్ బ్యాగ్ ట్రాకింగ్, అలాగే 5+ ఫాస్ట్ లేన్, స్పామ్ కాల్ అలర్ట్స్, ఫ్రాడ్ లింక్ బ్లాకింగ్, ూ్రూ అలర్టుల వంటి భద్రతా ఫీచర్లు కూడా అందుబాటులో ఉంటాయి.

**రూ.699 ఫ్యామిలీ ప్లాన్‌లో అదనపు ప్రయోజనాలు**

రూ.699 ఫ్యామిలీ ప్లాన్‌లో ఒక మెయిన్ కనెక్షన్‌తో పాటు ఒక ఉచిత యాడ్-ఆన్ సిమ్ లభిస్తుంది. అంటే ఇద్దరు సభ్యులు ఈ ప్లాన్‌ను వినియోగించుకోవచ్చు. ప్రతి కనెక్షన్‌కు సగటున సుమారు రూ.350 ఖర్చు మాత్రమే అవుతుంది. ఇందులో కూడా అపరిమిత 4+/5+ డేటా, అన్‌లిమిటెడ్ కాల్స్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు లభిస్తాయి. అదనంగా 6 నెలల అమెజాన్ ప్రైమ్ మొబైల్ సబ్‌స్క్రిప్షన్, 12 నెలల జియో హాట్ స్టార్ మొబైల్, 6 నెలల గూగుల్ వన్ (100+దీ), 3 నెలల ఎయిర్‌టెల్ ఎక్స్‌ట్రీమ్ ప్లే ప్రీమియం, ఏడాది పాటు అడోబ్ ఎక్స్‌ప్రెస్ ప్రీమియం వంటి ఓటీటీ ప్రయోజనాలు కూడా ఇందులో ఉన్నాయి.

## ఈపీఎఫ్ఓ వేతన పరిమితి పెంపునకు బ్రేక్!

లక్షలాది మంది ప్రైవేట్ రంగ ఉద్యోగులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) గరిష్ట వేతన పరిమితి పెంపు ప్రతిపాదనపై కేంద్ర ప్రభుత్వం తాత్కాలికంగా బ్రేక్ వేసినట్లు తెలిసింది. ఈపీఎఫ్ శాతాన్ని లెక్కించేందుకు ప్రస్తుతం ఉన్న పరిమితిని రూ.15,000ల నుంచి రూ.25,000లకు పెంచాలనే ప్రతిపాదనను ప్రస్తుతానికి పక్కన పెడుతున్నట్లు సమాచారం. కొత్త సామాజిక భద్రతా కోడ్ అమలు నేపథ్యంలో వేతన పరిమితి దాదాపు రెట్టింపు అవుతుందని ఆశించిన ఉద్యోగ వర్గాలకు ఈ నిర్ణయంతో ప్రస్తుతానికి నిరాశే ఎదురవుతుందని కొందరు భావిస్తున్నారు. దేశంలో ప్రైవేట్ రంగ ఉద్యోగుల సామాజిక భద్రతను నిర్ణయించడంలో ఈ వేతన పరిమితి అత్యంత కీలకమైనది. చివరిగా 2014లో ఈ పరిమితిని రూ.6,500 నుంచి రూ.15,000లకు పెంచారు. ఆ తర్వాత గడిచిన దశాబ్ద కాలంలో ద్రవ్యోల్బణం, పెరిగిన జీవన ప్రమాణాల దృష్ట్యా ఈ పరిమితిని కనీసం రూ.21,000 లేదా రూ.25,000లకు పెంచాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే, తాజా సమీక్షలో ప్రభుత్వం పాత రూ.15,000 పరిమితినే ప్రస్తుతానికి కొనసాగించాలని చూస్తోంది.

**నిర్ణయం వాయిదాకు గల కారణాలు**

ఆర్థిక నిపుణుల విశ్లేషణ ప్రకారం, వేతన పరిమితిని ఒకేసారి రూ.25,000లకు పెంచడం వల్ల ప్రభుత్వంపై, కంపెనీలపై భారీ ఆర్థిక భారం పడే అవకాశం ఉంది. ఈపీఎఫ్ నిబంధనల ప్రకారం ఉద్యోగుల పెన్షన్ పథకానికి (ఈపీఎస్) కేంద్ర ప్రభుత్వం తన వంతుగా 1.16% అదనపు సబ్సిడీని అందిస్తుంది. పరిమితి పెరిగితే ప్రభుత్వ ఖజానా నుంచి విడుదల చేయాల్సిన నిధులు భారీగా పెరుగుతాయి. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఉద్యోగుల పీఎఫ్ వాటా కోసం అదనపు నిధులు కేటాయించాల్సి వస్తుంది. ఇది వారి వ్యాపార నిర్వహణ వ్యయాన్ని ప్రభావితం చేస్తుంది.

## భారత్‌లో తొలి హైడ్రోజన్ రైలు.. టికెట్ ధర ఎంతంటే?



భారతదేశం ఎప్పటికప్పుడు కొత్త సాంకేతికతలను అందిపుచ్చుకుని.. వేగంగా ముందుకు దూసుకెళ్తోంది. ఇందులో భాగంగానే ఇటీవల భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇండియాలో తొలి హైడ్రోజన్ రైలును ప్రారంభించారు. ఈ రైలు పూర్తిగా స్వదేశీ సాంకేతికతతో తయారవడం భారతీయ శాస్త్రవేత్తలు, ఇంజినీర్ల ప్రతిభకు నిలువెత్తు నిదర్శనం. ఈ కథనంలో ఈ ట్రైన్ టికెట్ ధరలు ఎలా ఉన్నాయనే విషయాలు తెలుసుకుందాం. భారతదేశపు తొలి హైడ్రోజన్ రైలు హర్యానా రాష్ట్రంలోని జింద్ నుంచి సోనిపట్ వరకు నడుస్తుంది. మధ్యలో అనేక చిన్న స్టేషన్లలో ఆగుతూ ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తుంది. అయితే.. ఈ రైలులో ప్రయాణించడానికి అయ్యే ఖర్చు (టికెట్ ధర) కూడా చాలా తక్కువే కావడం గమనార్హం. రూ.5 నుంచి రూ.25 వరకు మాత్రమే టికెట్ చార్జీ ఉండటం వల్ల.. ప్రతి ఒక్కరూ ఈ రైలులో ప్రయాణించవచ్చు. దీన్నిబట్టి చూస్తే.. ఈ ట్రైన్ టికెట్ ప్రారంభ ధర.. సాధారణ ట్రైన్ ప్లాట్‌ఫామ్ టికెట్ రేటు (రూ.10) కంటే తక్కువ అని తెలుస్తోంది. ఈ రైలు సాధారణ డీజిల్ లేదా ఎలక్ట్రిక్ రైళ్ల మాదిరిగా కాకుండా.. హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ టెక్నాలజీతో నడుస్తుంది. అంటే ఈ ట్రైన్ ముందుకు వెళ్ళడానికి డీజిల్, ఎలక్ట్రిక్ (కరెంట్) అవసరం లేదు. హైడ్రోజన్ ఆక్సిజన్‌తో చర్య జరిపి విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుంది. తద్వారా ట్రైన్ ముందుకు వెళ్తుందన్నమాట. ఈ ప్రక్రియలో కేవలం నీటి ఆవిరి మాత్రమే బయటకు వస్తుంది. తద్వారా గాలి కాలుష్యం తగ్గుతుంది. ఈ రైలులో మొత్తం పది కోచ్‌లు ఉంటాయి. ఒకేసారి సుమారు 2,600 మంది ప్రయాణికులు ప్రయాణించవచ్చు. ప్రయాణికుల భద్రత కోసం హైడ్రోజన్ లీకేజీ, పొగ, మంటలు, అధిక ఉష్ణోగ్రతలను గుర్తించే ఆధునిక భద్రతా వ్యవస్థలను కూడా ఇందులో ఏర్పాటు చేశారు. హైడ్రోజన్ రైలు ప్రారంభం కావడంతో.. భారత్ జర్మనీ, జపాన్, చైనా, అమెరికా వంటి దేశాల సరసన నిలిచింది. ఇది భారతదేశానికి గర్వకారణమైన విషయం. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని పర్యావరణహిత రైళ్లు దేశవ్యాప్తంగా అందుబాటులోకి వస్తే కాలుష్యం తగ్గడమే కాకుండా ఇంధన వ్యయం కూడా తగ్గుతుంది. ఈ దిశగా ప్రభుత్వం కూడా తగిన చర్యలు తీసుకుంటోంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.